**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 92 బుధవారం, అక్టోబర్ 30, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## కుట్రలింకా ఆగిపోలేదు

**ఇటీవలి పరిణామాలు ప్రారంభమే**
**ముున్ముందు తీవ్రత పెరిగే అవకాశం**
**అయోమయానికి గురికావొద్దు**
**సమరశీలంగా ఎదుర్కొందాం**
**బీఆర్ఎస్ శ్రేణులు, సోషల్‌మీడియా వారియర్లకు కేటీఆర్ దిశానిర్దేశం**



హైదరాబాద్, అక్టోబర్ 29 : అన్నిరంగాల్లో వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకు బీఆర్ ఎస్‌పై రేవంత్‌రెడ్డి సర్కారు భారీ కుట్రలకు తెరలేపిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజాక్షేమమే బీఆర్ఎస్ శ్రేణుల లక్ష్యమని స్పష్టం చేశారు. అడుగడుగునా సర్కారు తప్పిదాలను, సీఎం రేవంత్‌రెడ్డి అవినీతిని ఎత్తిచూపుతున్నందుకు

(మిగతా 2వ పేజీలో)



## కేటీఆర్ ఖేల్ ఖతం: సీఎం రేవంత్


**కేటీఆర్‌ను వాడి ఆయన్ను ఫినిష్ చేశా: సీఎం రేవంత్**
**ఇప్పుడు బావను ఉపయోగించి బావమరిదిని ఫినిష్ చేయిస్తా**
**ఇక హరీశ్‌రావును ఎలా డీల్ చేయాలో నాకు బాగా తెలుసు**
**కేసీఆర్ కుటుంబానికి రాజకీయ ఉనికి లేకుండా చేస్తా..**
**సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**
**దీపావళి అంటే మాకు చిచ్చుబుడ్లు.. వారికి సారాబుడ్లు**
**సీఎం కావాలన్న కోరిక నెరవేరింది.. ఇక ప్రజలకు సేవ చేయడమే పని**
**నాది రాజమౌళి వర్కింగ్ స్టైల్.. రాంగోపాల్‌వర్మ టైపు కాదు**
**సియోల్‌లో పర్యటించిన మీడియా ప్రతినిధులతో సీఎం చిట్‌చాట్**

హైదరాబాద్: 'మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలం చెల్లిన మందు. ఆయన పని అయిపోయింది. కేసీఆర్ కోసం కేటీఆర్‌ను వాడా. పది నెలల్లో కొడుకు చేత తండ్రిని ఫినిష్ చేయించా. ఇప్పుడు బావను ఉపయోగించి బావమరిదిని ఫినిష్ చేయిస్తా. ఆ తర్వాత హరీశ్‌రావును ఎలా డీల్ చేయాలో నాకు బాగా తెలుసు. కేసీఆర్ కుటుంబానికి రాజకీయ ఉనికి లేకుండా చేస్తా...' అంటూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి అంటే తమకు చిచ్చుబుడ్లు గుర్తుకు వస్తాయని, కానీ వారికి మాత్రం సారాబుడ్లు గుర్తుకొస్తాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఏమీ తప్పు చేయకపోతే ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన విచారణల్లో ఎలాంటి కక్ష సాధింపులు ఉండబోవని, దర్యాప్తు సంస్థలు ఇచ్చే నివేదికల ప్రకారమే చర్యలుంటాయని చెప్పారు. ఇటీవల దక్షిణ కొరియాలోని సియోల్‌లో పర్యటించిన మీడియా ప్రతినిధులతో మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో రేవంత్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

### మాకు నష్టం జరిగినా ప్రజలకు మేలు చేస్తాం

'సీఎం కావాలన్నది నాకల. ఆ కల నెరవేరింది. కొత్తగా ఏదో కావాలనే కోరిక నాలో లేదు. ఇప్పుడు ప్రజలకు సేవ చేయడమే పని. నేను అనుకున్నది ఇచ్చిన ప్రజలకు మేలు చేయడమే నా ముందున్న లక్ష్యం. మాకు రాజకీయంగా నష్టం జరిగినా ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతాం. పనితీరులో నా స్టైల్ రాజమౌళిది.. రాంగోపాల్‌వర్మ లాంటిది కాదు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై

(మిగతా 2వ పేజీలో)



## సతీసమేతంగా రాజ్‌భవన్‌కు వెళ్లిన సీఎం చంద్రబాబు

గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రబాబు
గవర్నర్‌కు దీపావళి శుభాకాంక్షలు
ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీపై వివరాలు తెలిపిన వైనం



## వృద్ధులకు 5లక్షల ఆరోగ్య బీమా

దేశవ్యాప్తంగా
70ఏళ్లు దాటిన
వారందరికీ అందుబాటులోకి

## డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసిన హోంమంత్రి అనిత

పలు అంశాలపై పవన్, అనిత చర్చలు
దీపావళి, ఏపీలో శాంతిభద్రతలు,
డయేరియా, బాంబు బెదిరింపులపై చర్చ
పవన్ అడిగిన వాటికి వివరాలు తెలియజేసిన అనిత






## ఓట్ల కోసం ఒట్లు పెట్టారు

**కొత్త పథకాలు ఇవ్వరు.. పాతవి అమలు చేయరు**
**రైతు భరోసా, పింఛన్లు ఏమయ్యాయి?: హరీశ్**

## పెట్టుబడులకు ఇదే మంచి సమయం ఏపీకి రండి

అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించండి
మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లకు లోకేశ్ అభ్యర్థన
డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ అభివృద్ధికి సహకరిస్తామన్న సత్య
అడోబ్ అభివృద్ధి, పరిశోధనా కేంద్రాన్ని ఏపీలో ఏర్పాటు చేయండి
అనుకూల ప్రాంతంలో యాపిల్ తయారీ యూనిట్ నెలకొల్పండి
అడోబ్ సీఈవో, యాపిల్ వైస్ ప్రెసిడెంట్‌కు లోకేశ్ వినతి
దిగ్గజ టెక్ కంపెనీలకు మంత్రి లోకేశ్ ఆహ్వానం



అమరావతి, అక్టోబరు 29 : ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే మంచి సమయమని, టెక్నాలజీ సహకారంతో పాటు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలకు మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం పలికారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి లోకేశ్ మంగళవారం మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, యాపిల్ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యంతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను, పెట్టుబడిదారులకు ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రంలో మట్టి రోడ్డు లేకుండా చేస్తాం

**రూ.12 వేల కోట్లతో**
**17 వేల కి.మీ. రోడ్ల నిర్మాణం**
**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

# కేటీఆర్ ఖేల్ ఖతం: సీఎం రేవంత్

విచారణ జరుగుతోంది కాళేశ్వరంపై విజిలెన్స్ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దయ్యింది. శ్రవణ్‌రావు వాస్తవాలు చెప్పడానికి ముందుకొచ్చాడు. దీపావళి దావత్ అలా చేస్తారని మాకు తెలియదు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారు? ముందస్తు బెయిల్ ఎందుకు అడి గారు? ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీ మద్యం ఎందుకు?..' అని సీఎం ప్రశ్నించారు.

**హామీలు నెరవేరుస్తున్నాం..**

'గత ప్రభుత్వం ఎంత గుడ్డిగా వ్యవహరించిందంటే.. కనీసం అధికారుల సర్వీసు రికార్డులు కూడా లేవు. రెవెన్యూ అధికారుల బదిలీల వ్యవహారంతో ఇది తేటతెల్లమైంది. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. ఏకంగా రూ.7 లక్షల కోట్ల భారం మోపారు. మేం పది నెలల్లో భూములు అమ్మలేదు, లీజుకు ఇవ్వలేదు. రాబడిలో లీకేజీలను అరికట్టాం. ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నాం. ఏకకాలంలో రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నెలలో తొలిరోజే వేతనాలు, పింఛన్లతో ప్రజలకిచ్చిన హామీలను నెర వేరుస్తున్నాం. రుణమాఫీ కోసం బడ్జెట్‌లో రూ.31 వేల కోట్లు పెట్టి ఇవ్వలేదని అంటున్నారు. అది కేవలం ప్రొవిజన్ కోసమే పెట్టాం తప్ప అదంతా ఇవ్వాలని కాదు. రైతులకు అవసరమైన మేరకు రూ.26 వేల కోట్లు ఖచ్చితంగా ఇస్తాం..' ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆర్థిక మాంద్యంతో రియల్టీ తగ్గుముఖం**

'హైడ్రాతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని ప్రచారం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా గత రెండేళ్లుగా ఆర్థిక మాంద్యం కారణంగా రియల్టీ తగ్గుముఖం పట్టిందనే విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా? గండిపేటలో అక్రమంగా కట్టిన బలిసినవాళ్ల ఇళ్లే కూలగొట్టాం. పేదల జోలికి వెళ్లడం లేదు. కూకట్‌పల్లిలో చిన్నారిని పరామర్శించిన కేటీఆర్ ఇల్లు కట్టిస్తారని అనుకున్నా. పుస్తకాల బ్యాగ్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు..' అని సీఎం విమర్శించారు. మూసీ పునరుజ్జీవంపై ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తూ లేనిపోని ప్రచారాలతో ప్రజల మనసులను కలుషితం చేస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పైసా ఖర్చు లేకుండా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ఈ ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి మాట్లాడారు. 'గత ప్రభుత్వం తరహాలో కాకుండా మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తాం. ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా వేయిసార్లు ఆలోచిస్తా. అలా ఆలోచించే మూసీ పునరుజ్జీవంపై నిర్ణయం తీసుకున్నా. ఇక ముందడుగే. వెనుకడుగు వేసేది లేదు. పైసా ఖర్చు లేకుండా ప్రైవేటు భాగస్వామ్యంతో పనిచేస్తాం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐదు సంస్థల కన్సార్టియంకు మూసీ ప్రాజెక్టు డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాం. రివర్ బెడ్ ఆర్థికంగా ఎలా ఉపయోగపడుతుందనే కోణంలో, అన్ని సాధ్యాసాధ్యాలకు సంబంధించిన అంశాలతో 18 నెలల్లో ఈ డీపీఆర్ వస్తుంది. ప్రభుత్వ, పీపీటీ, హైబ్రిడ్.. ఈ మూడు పద్ధతుల్లో వస్తుంది. దీని ఆధారంగా ప్రపంచంలోనే మేలైన మోడల్‌ను ఎంచుకుని మూసీ పునరుజ్జీవ పనులకు శ్రీకారం చుడతాం..' అని సీఎం తెలిపారు.

**తొలిదశలో 21 కిలోమీటర్లు**

'తొలిదశలో బాపుఘాట్ వరకు మూసీ పునరుజ్జీవం చేపడతాం. జంట జలాశయాల నుంచి బాపుఘాట్ త్రివేణి సంగమం వరకు ఈ పనులు మొదలు పెడతాం. మల్లన్నసాగర్ నుంచి గండిపేట, హిమాయత్‌సాగర్‌కు గోదావరి జలాలు తరలిస్తాం. ఆలోపు వంద శాతం నీటిని శుద్ధి చేస్తాం. అక్కడికి 21 కిలోమీటర్ల మేర పునరుజ్జీవం పూర్తవుతుంది. నవంబర్ తొలివారంలో మల్లన్నసాగర్ నుంచి జంట జలాశయాలకు నీటి తరలింపు ట్రంక్ లైన్ పనులకు టెండర్లను పిలుస్తాం. బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తాం. అతిపెద్ద బాపూ విగ్రహం ఏర్పాటు చేస్తాం. లండన్ ఐ (అతిపెద్ద జెయింట్ వీల్) ఏర్పాటు చేస్తాం. అక్కడి నుంచి నగరమంతా వీక్షించేలా సియోల్ టవర్ తరహాలో పెద్ద టవర్ నిర్మిస్తాం. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ..రీ క్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తాం..' అని రేవంత్ చెప్పారు.

**నైట్‌లైఫ్‌కు వేదికగా హైదరాబాద్**

'మూసీ సుందరీకరణతో ఆదాయ పరంగా మరో నగరం ఏర్పడుతుంది. రాత్రివేళల్లో మూసీ రివర్ ఫ్రంట్‌లో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు జరుగుతాయి. ఇప్పటివరకు హైదరాబాద్ నగరం పగలు మాత్రమే మేలుకుంటోంది. మూసీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నైట్ లైఫ్‌కు వేదిక కానుంది. మూసీ నిర్వాసితులకు మంచి పరిహారం ఇస్తాం. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

**ప్రజలనే అడుగుదాం రండి**

ఈ ప్రాజెక్టుపై అనుమానాలున్నా, ప్రతిపక్షాలకు ఏదైనా ఆలోచన ఉన్నా నాకందజేయాలి. ఒకవేళ కేటీఆర్, హరీశ్, ఈటల లాంటి నేతలకు నా దగ్గరకు రావడం మొహమాటం అనిపిస్తే సీఎస్‌ను లేదంటే మంత్రులను కలిసి ఇవ్వొచ్చు. మూసీని నగర జీవనాడిగా మార్చేందుకు కలిసి రండి. వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. కేటీఆర్, ఈటల, హరీశ్ కూడా నాతో కలిసి రావాలి. మూసీని అభివృద్ధి చేయాలో లేదో ప్రజలను అడుగుదాం. రూ.లక్షన్నర కోట్ల ఖర్చు కేవలం మూసీకే కాదు.. విశ్వనగర అభివృద్ధి కోసం. ట్రిపుల్ ఆర్, మెట్రో, గోదావరి జలాల తరలింపు, ఎస్టీపీల నిర్మాణం, రేడియల్ రోడ్ల అభివృద్ధికి ఈ నిధులు వెచ్చిస్తాం..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

# వృద్ధులకు 5లక్షల ఆరోగ్య బీమా

## దేశవ్యాప్తంగా 70ఏళ్లు దాటిన వారందరికీ అందుబాటులోకి




న్యూఢిల్లీ, అక్టోబరు 29: దేశవ్యాప్తంగా 70ఏళ్ల వయసు దాటిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద (ఏఐఐఏ)లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎం–జేఏవై) కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. అలాగే ఆరోగ్య రంగంలో రూ.12,850 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులతో పాటు గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ–విన్ పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తాజా పథకం ద్వారా దేశవ్యాప్తంగా 4.5 కోట్ల కుటుంబాల్లోని 6కోట్ల మంది వృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందని అంచనా. పేద, ధనిక భేదాలు లేకుండా అన్ని వర్గాల వారికి ఈ బీమా వర్తిస్తుంది. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నవారికి కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్నవారికి మరో రూ..5లక్షల అదనపు టాప్–అప్ కవరేజీ లభిస్తుంది. (ఈ మొత్తాన్ని వారు కుటుంబంలో 70ఏళ్ల కంటే తక్కువ వయసున్న ఇతర సభ్యులతో పంచుకోవాల్సిన అవసరం లేదు.). ప్రైవేటు వైద్య ఆరోగ్య బీమా, ఈఎసఐసీ కింద ప్రయోజనం పొందుతున్నవారు కూడా ఈ పథకం కింద ప్రయోజనం పొందడానికి అర్హులు. సీజీహెచ్ఎస్, ఎక్స్–సర్వీసమన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్ ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు ఫోర్స్ పథకాల్లో ఉన్న వృద్ధులు వాటిని గానీ ఏబీ–పీఎంజేఏవైని గానీ ఎంచుకోవచ్చు. దీనికోసం పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో పేరు నమోదు చేసుకోవాలి. కాగా, ఆయుష్ రంగ విస్తరణలో భాగంగా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద రెండో దశను ప్రధాని ఈ సందర్భంగా ప్రారంభించారు. దీనిలో అత్యాధునిక పంచకర్మ ఆసుపత్రి, ఆయుర్వేద ఫార్మసీ, స్పోర్ట్స్ మెడిసిన్ యూనిట్, సెంట్రల్ లైబ్రరీ, ఐటీ, స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్, 500 సీట్ల ఆడిటోరియంను నిర్మిస్తారు. ఇండోర్‌లో నూతన ఈఎసఐసీ ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు ఫరీదాబాద్(హరియాణా), బొమ్మసంద్ర, నరసాపూర్(కర్ణాటక), మీరట్(ఉత్తర ప్రదేశ్), అచ్యుతాపురం(ఏపీ), ఇండోర్‌లలో ఆదనపు ఈఎసఐసీ ఆసుపత్రులక నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు ఎయిమ్స్ రుషీకేశ్, బీబీనగర్, గువాహటి, భోపాల్, జోధ్‌పూర్ సహా 11 ప్రధాన సంస్థల్లో డ్రోన్ ఆధారిత సేవలను ప్రధాని ప్రవేశపెట్టారు. అలాగే ఎయిమ్స్ రిషీకేశ్‌లో హెలికాప్టర్ అత్యవసర వైద్యసేవలను ప్రారంభించనున్నారు.

# ఓట్ల కోసం ఒట్లు పెట్టారు

## రైతు భరోసా, పింఛన్లు ఏమయ్యాయి?: హరీశ్

మహబూబ్‌నగర్, అక్టోబరు 29 : రైతులకు డిసెంబరు 9న రుణమాఫీ చేయకపోవడంతో.. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు పడవని గ్రహించిన సీఎం రేవంత్ రెడ్డి.. దేవుళ్లపై ఒట్లు పెట్టారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రంలో 42 లక్షల మందికి రుణమాఫీ అర్హత ఉంటే.. 20 లక్షల మందికి మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. పెళ్లి కాలేదని, చనిపోయిన భర్తకు ఆధార్‌లేదని, రేషన్ కార్డు లేదని కొర్రీలు పెట్టారని విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రైతాంగ నిరసన సభలో హరీశ్‌రావు మాట్లాడారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్. సీఎం అయ్యాక ఒక పంటకు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామన్నారని, ఇప్పుడు సన్నాలు అని చెప్పి, వాటిని కూడా కొనుగోలు చేయడంలేదని విమర్శించారు. రైతులు తక్కువ ధరకు పత్తిని అమ్ముకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు ఇప్పుడు ఆగిపోయాయని, కొత్త పథకాలు రాలేదని అన్నారు. ఏపీలో ఇప్పటికే కొత్త పింఛన్లు ఇస్తున్నారని, ఇక్కడ మాత్రం పింఛన్లు పెంచలేదని తెలిపారు. కాగా, బ్యక్తిగత భద్రతా విధుల నుంచి స్పెషల్ పోలీసులను తప్పిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం 17 వేల మంది స్పెషల్ పోలీసులను అవమానించడమేనని హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. స్పెషల్ పోలీసులను సస్పెండ్, డిస్మిస్ చేయడం తగదని.. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని, దీంతో ఆర్థికాభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని హరీశ్‌రావు అన్నారు.

# రాష్ట్రంలో మట్టి రోడ్డు లేకుండా చేస్తాం

## రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్రంలో ఎక్కడా మట్టి రోడ్లు లేకుండా చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. గ్రామాల్లో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల ద్వారా త్వరలో రూ.12 వేల కోట్ల వ్యయంతో 17 వేల కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించనున్నట్లు తెలిపారు. మంగళవారం మంత్రి నల్లగొండ జిల్లాలోని పగిడిమర్రి, ముషంపల్లిలో రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రహదారుల విస్తరణలో భాగంగా రూ.30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ నేతలు పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. దీపావళి తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ప్రాజెక్టు పూర్తిచేసేందుకు రూ.4,600 కోట్ల అంచనా వ్యయం నిర్ధారించామని, సొరంగ పనుల యంత్రాల్లో మరమ్మతులకు గురైన బేరింగ్‌ని అమెరికా నుంచి తెప్పిస్తున్నామని చెప్పారు. రెండేళ్లలో సొరంగ మార్గం పూర్తిచేసి రైతాంగానికి నీరందిస్తామని హామీ ఇచ్చారు.

# పెట్టుబడులకు ఇదే మంచి సమయం ఏపీకి రండి

అందిస్తున్న సహకారాన్ని వారికి వివరించారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్ల ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోందని చెప్పారు. అంతర్జాతీయ పెట్టుబడులకు తమ ప్రభుత్వం పన్నుల రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు గ్లోబల్ కంపెనీల కార్యకలాపాలను సులభతరం చేయడానికి రూపొందించిన విధానాలు అదనపు ఆకర్షణగా నిలుస్తాయన్నారు.

**ఐటీ హబ్‌లకు మైక్రోసాఫ్ట్ సహకారం కావాలి**

రెడ్‌మండ్‌లోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో రాష్ట్రాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై సత్య నాదెళ్లతో లోకేశ్ చర్చించారు. ఏపీని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ పార్కులను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ హబ్‌లను ప్రపంచస్థాయి సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో మైక్రోసాఫ్ట్ సహకారం కావాలని కోరారు. క్లౌడ్ ఆధారిత ప్లాట్‌ఫాంల అమలు, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడం, స్మార్ట్ సిటీ కార్యక్రమాల వంటి వాటి అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రోసాఫ్ట్ సహకారం కావాలని మంత్రి అభ్యర్థించారు. రాజధాని అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా చేయాలని భావిస్తున్నామని, ఈ క్రమంలోనే అక్కడ ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటిని పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు రావాలని, నూతన ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయాలని సత్య నాదెళ్లను కోరారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశాలను పరిశీలించి, ఏపీ సమగ్రాభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వాములు కావాలన్నారు. ఐటీ, ఇంజినీరింగ్ ప్రతిభావంతులపై దృష్టి సారించాల్సిందిగా కోరారు. మైక్రోసాఫ్ట్ సాంకేతిక నైపుణ్యంతో ఉత్పాదకతను పెంచే వ్యవసాయ విధానాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెసలో భాగంగా స్ట్రీమ్‌లైన్డ్ అప్రూవల్స్, ఫాస్ట్–ట్రాక్ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్, ప్రొ–బిజినెస్ పాలసీలతో వ్యాపార, వాణిజ్య రంగాలకు వేగవంతమైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. ఏపీలో సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ గవర్నెన్స్ వ్యూహాత్మక లాజిస్టిక్‌లకు అనువుగా ఉంటాయి. దీనికి బలమైన పర్యావరణ వ్యవస్థ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఏపీలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ రంగాల అభివృద్ధికి సహకరిస్తామని సత్య నాదెళ్ల హామీ ఇచ్చారు.



## కళ్యాణ్ దుర్గం ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్ష మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నిక

జనసముద్రం న్యూస్,అక్టోబర్ 30,కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్ వి. వెంకటేశులు, బెల్లంకొండ రవిచంద్ర. అధ్యక్షులుగా కామక్కపల్లి బి .చంద్ర, ఉపాధ్యక్షులుగా ముచ్చర్ల సురేష్, ట్రెజరీ సభ్యులు వి .మాధవరెడ్డి, కె .శివానంద గారిని మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.



## సతీసమేతంగా రాజ్‌భవన్‌కు వెళ్లిన సీఎం చంద్రబాబు

### గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రబాబు

### గవర్నర్ కు దీపావళి శుభాకాంక్షలు

### ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీపై వివరాలు తెలిపిన వైనం

ఏపీ సీఎం చంద్రబాబు, తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి రాజ్ భవన్ కు వెళ్లారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పిన చంద్రబాబు... ఆయనకు జ్ఞాపికను కూడా బహూకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు గవర్నర్ తో కాసేపు సమావేశమయ్యారు. ప్రభుత్వ పాలనా విధానాలను వివరించారు. దీపావళి కానుకగా ఈ నెల 31 నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చంద్రబాబు గవర్నర్ కు తెలియజేశారు. ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ విధివిధానాలను ఆయనకు వివరించారు.

# కుట్రలింకా ఆగిపోలేదు

గులాబీ శ్రేణులపై ప్రభుత్వం తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నదని, ఆ నైరాశ్యంతోనే రాజకీయ వేధింపులకు దిగుతున్నదని చెప్పారు. సర్కారు వేధింపులు, బెదిరింపులను లెక్కచేయకుండా మద్దతుగా నిలిచిన పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్లకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా బీఆర్ఎస్‌పై జరిగిన పరిణామాలు ప్రారంభమేనని, రానున్న రోజుల్లో వాటి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ చేసే వ్యక్తిగత దాడులు, కుట్రలు, విష ప్రచారాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కుట్రపూరితంగా డీప్ ఫేక్ టెక్నాలజీ సహా ఇతరాల సహకారంతో ఆ పార్టీ పెయిడ్ ఆర్టిస్టులతో చేసే దుర్మార్గాలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నదని కేటీఆర్ అనుమానం వ్యక్తంచేశారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, వారి పెయిడ్ సోషల్ మీడియా అంతా కలిసి మూకుమ్మడిగా బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయబోతున్నాయని చెప్పారు. అలాంటి కుటిల ప్రయత్నాలతో అయోమయానికి గురికావొద్దని, ఆగం కావాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ప్రజల పక్షాన నిలబడాలన్న పట్టుదలను బీఆర్ఎస్ విరమించుకుంటుందనేది కాంగ్రెస్ సర్కార్ కుటిల యత్నమని, ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటం నుంచి పకకు తప్పుకోవద్దని చెప్పారు. తెలంగాణ ప్రజల కోసం చేస్తున్న పోరాటం నుంచి తమ దృష్టిని, మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ అవినీతిని, అసమర్థతను ఎత్తిచూపుదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, అందులో భాగమైన 420 హామీల అమలు కోసం ఒత్తిడి చేస్తూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసిన హోంమంత్రి అనిత

**పలు అంశాలపై పవన్, అనిత చర్చలు**

**దీపావళి, ఏపీలో శాంతిభద్రతలు, డయేరియా, బాంబు బెదిరింపులపై చర్చ**

**పవన్ అడిగిన వాటికి వివరాలు తెలియజేసిన అనిత**



ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఇవాళ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. దీపావళి నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏపీలో శాంతిభద్రతలు, భద్రతా ఏర్పాట్లు, విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా పరిస్థితులు, ఏపీలోనూ విమానాలకు, హోటళ్లకు బాంబు బెదిరింపులు రావడం తదితర అంశాలపై పవన్ తో అనిత చర్చించారు. దీపావళి సందర్భంగా అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున... 185 అగ్నిమాపక కేంద్రాలను అప్రమత్తం చేసినట్టు అనిత... పవన్ కు తెలియజేశారు. బాణసంచా అక్రమ తయారీపై 100, 101 నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా పోలీస్, ఫైర్ విభాగాలకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తూ... పర్యావరణానికి హాని కలిగించని బాణసంచాతో దీపావళి జరుపుకోవాలని అన్నారు. కోనసీమ జిల్లా మండపేట మండలంలో దీపావళి టపాసుల పేలుడు ఘటన వంటివి చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక, గుర్ల గ్రామంలో డయేరియా అదుపులోకి వచ్చిందా? అని హోంమంత్రి అనితను అడిగి పవన్ వివరాలు తెలుసుకున్నారు.



## పిసా గ్రామసభ జరగకుండా చట్టి గ్రామం నందు మద్యం షాపు తెరిచినా దుకాణదారులు

చింతూరు జన సముద్రం న్యూస్ అక్టోబర్29:-

మధ్య దుకాణాలకి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సరతులు విధించినప్పటికిను పట్టించుకోకుండా పిసా గ్రామ సభలను తుంగలో తొక్కి మద్యం షాపులు ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వము స్కూల్స్,అంగన్వాడి స్కూల్స్, గుడి, జనవాసానికి దూరంగా మరియు పిసా గ్రామ సభ తప్పకుండా ఉండాలి అని చెప్పినప్పటికీ కూడా పట్టించుకోకుండా షాపులు తెరుస్తున్నారు. ప్రజలు అనేక మార్లు అధికారులకి ఎక్సేంజ్ శాఖ అధికారులకి ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకనీరుతున్నట్టు ఉన్నారని గ్రామస్తులు వాపోతున్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ తో 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు భేటీ

జనసముద్రంన్యూస్,సిరిపురం,విశాఖపట్నం,అక్టోబర్29,

విశాఖ నగరంలో పలు కార్యక్రమాలో పాల్గొనేందుకు విశాఖ విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మంగళవారం జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా 48వ కొండ వాలు ప్రాంత అభివృద్ధికై పలు విషయాలు చర్చించారు.వార్డు అభివృద్ధికి సహకరించేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్,బీజేపీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర కూడా ఉన్నారు.

## ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షునిగా గుర్రం జయచంద్ర



జన సముద్రం న్యూస్,29 అక్టోబర్,పుట్లూరు.

మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్) శింగనమల నియోజకవర్గ అధ్యక్షునిగా గుర్రం జయచంద్రను రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు సూచన మేరకు ఎన్నుకున్నట్లు జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ తెలియజేశారు. పుట్లూరు మండలం అరకట వేముల గ్రామానికి చెందిన జయచంద్ర పుట్లూరు మండలంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్గా పనిచేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాల్లో తరచూ పాల్గొంటున్నారని, అతన్ని ఆసక్తిని గుర్తించి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినట్లు బండారు శంకర్ తెలిపారు. గుర్రం జయచంద్ర స్పందిస్తూ తనపై పెట్టిన బాధ్యతకు అనుగుణంగా కష్టపడి పని చేస్తానని, మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 5 న అనంతపురంలో జరుగు మాదిగల ఆత్మీయ సదస్సుకు మాదిగ ఉద్యోగులతోపాటు, కార్యకర్తలను కూడా తరలిస్తామని జయచంద్ర తెలిపారు.





## టీడీపి నాయకులు బ్రహ్మయ్యకుపరామర్శ

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) రామన్నగూడెం, అక్టోబర్29: గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం పంచాయతీ దేవినేనివారిగూడెం గ్రామం లో స్థానికులు రామన్నగూడెం కొఆ పరేటివ్ సొసైటి (పిఎసిఎస్) మాజి అధ్యక్షులు , ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకవల్లి బ్రహ్మయ్య ఇటివల హైదరాబాద్ లో చేతికి శస్త్ర చికిత్స చేయించుకు న్నారు ఇంటి వద్దనే బెడ్ రెస్ట్ తీసుకుంటున్నారు. బ్రహ్మయ్య స్వగృహానికి వెళ్లి ఎంతో ఆప్యాయంగా ఆయన ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న గోపాలపురం నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి పొనుకుమాటి శ్రీ సంధ్య , తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు , ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 100 మందికి డయాలసిస్**

**వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం**

**ఆసుపత్రిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జన సముద్రం దినపత్రిక. అక్టోబర్ 29:-వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి గ్రామప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ఏరియా ఆసుపత్రి నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో డయాలసిస్ బాధితుల సమస్యను దృష్టిలో ఉంచుకొని రాయచోటి ఏరియా ఆసుపత్రి నందు ప్రతిరోజు 100 మందికి డయాలసిస్ చేయడానికి నూతన డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో డయాలసిస్ చేయించుకోవాలంటే తిరుపతి, చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేవారని నేడు మన ఏరియా ఆసుపత్రిలోనే డయాలసిస్ రోగులకు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు.రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మందికి మాత్రమే డయాలసిస్ చేసే సామర్థ్యం ఉండేదని డయాలసిస్ బాధితుల సౌకర్యార్థం 60 నుంచి 100 మందికి డయాలసిస్ చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వైద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తూ పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. మనం తినే కల్తీ ఆహారం వల్ల అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు జనరల్ చెకప్ చేయించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి 14 మండలాలకు మధ్యలో ఉందని దీంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చాలావరకు పేదవాళ్లు వస్తుంటారని వారిని ఆప్యాయతతో స్నేహపూర్వకంగా పలకరించి వైద్య సేవలందించాలన్నారు. మందుల కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రాబోయే ఆరు మాసాలలో ఆసుపత్రి లోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రతిరోజు ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారు, హాస్పిటల్ లో రోజుకు ఎన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు, అత్యవసర సమయాలలో ఎవరెవరు పనిచేస్తున్నారు, ఏ సమయం నుండి వైద్య సర్వీసులు అందిస్తున్నారు, వైద్య పరికరాల కొరత ఏమైనా ఉందా తదితర అంశాలపై మంత్రి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో రోగులకు త్రాగునీరు అందుబాటులో ఉంచి ఎప్పటికప్పుడు టాయిలెట్లు శుభ్రపరుస్తూ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆస్పత్రిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్, డాక్టర్లు నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ నుంచి బైట్స్ వరకు: బిగినర్స్ కోడింగ్ బూట్‌క్యాంప్ - జీరో నుండి కోడ్‌కు




రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29

భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, బండపల్లి, రామాపురం, అన్నమయ్య జిల్లాలో "బిగినర్స్ కోడింగ్ బూట్ క్యాంప్: జీరో టు కోడ్" అనే శీర్షికతో ఒకరోజు వర్క్‌షాప్ 29వ అక్టోబర్ 2024 న జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా డాక్టర్ వి. వెంకట్రమణ, కడప కేఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. ఈ ఒకరోజు వర్క్‌షాప్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొని, కోడింగ్ ప్రక్రియపై తమకున్న అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు. డాక్టర్ వెంకట్రమణ గారు ప్రోగ్రామింగ్ ప్రాథమికాలను వివరించడం ద్వారా విద్యార్థులకు కోడింగ్ ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి ఒక గొప్ప అవకాశాన్ని అందించారు. ప్రోగ్రామింగ్ భాషల యొక్క వివిధ అంశాలను ఆయన వివరంగా వివరించారు, కోడింగ్ సమస్యలను పరిష్కరించడానికి వివిధ పద్ధతులను చూపించారు. వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు నేర్చుకున్న భావనలను అనువర్తించడానికి వీలు కలిగింది. ఈ ప్రత్యక్ష కార్యక్రమాలు విద్యార్థులకు కోడింగ్ యొక్క ఆచరణాత్మక అనుభవాన్ని మరియు నైపుణ్యాలను పెంపొందించాయి. మొత్తం మీద, ఈ ఒకరోజు వర్క్‌షాప్ విద్యార్థులకు కోడింగ్ ప్రపంచాన్ని పరిచయం చేయడంలో చాలా విజయవంతమైంది. డాక్టర్ వెంకట్రమణ గారి ఉత్సాహభరితమైన బోధన మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొనడం వల్ల ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ వర్క్‌షాప్ ద్వారా, విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం బలమైన పునాది వేసుకునేందుకు మరియు కంప్యూటర్ సైన్స్ రంగంలో విజయవంతమైన వృత్తిని నిర్మించుకునేందుకు సన్నద్ధమయ్యారు.

# కుట్టు మిషన్లు శిక్షణ సర్టిఫికెట్ ఉచితం

**విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి**



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్, అక్టోబర్ 29. ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నయ్ -హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె కెనరా బ్యాంకు సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ మరియు ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఫౌండేషన్ సేవా ట్రస్ట్ మరియు మహిళా శక్తి ఆర్గనైజేషన్ జాతీయ సేవా ట్రస్ట్ మరియు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సేవా ట్రస్ట్ మరియు ఏపీ పిటిడి డి ఇ ఎ ఐక్యత అనుబంధ ట్రస్టుల ద్వారా నాదెండ్ల చాముండేశ్వరి దేవి టైలరింగ్ సెంటర్ అండ్ బోటిక్ సెంటర్ నందు మహిళలకు టైలరింగ్ నందు శిక్షణను అందిస్తూ టైలరింగ్ సెంటర్ వారు నిర్ణయించబడిన శిక్షణ కాలం మొత్తం విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయుటకు మొదటి బ్యాచ్ 30 మందితో ప్రతి బ్యాచ్ నకు 30 మందికి మాత్రమే అవకాశం కలదు అక్టోబర్ నెల 30వ తారీకు వరకు నమోదు చేయించుకొనుటకు అవకాశం కలదు అలాగే అనుభవజ్ఞులైన మహిళా టైలర్లు ఉద్యోగాల కొరకు నమోదు చేసుకొనుటకు అక్టోబర్ 30 చివరి అవకాశం గా తెలిపారు అలాగే కుట్టు మిషన్లు కొనుగోలు చేయదలచిన మహిళలకు ట్రస్ట్ ల సహాయముతో1500 తక్కువ డౌన్ పేమెంట్ తో విక్రయించుటకు ప్రముఖ కంపెనీల ద్వారా టైలరింగ్ సెంటర్ నందు కొనుగోలు చేసుకొను అవకాశం కల్పిస్తున్నట్లు ఉమ్మడి ట్రస్టుల బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొను దలచినవారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9014184279, 9703105755, 9030068619, 8501005384, 8919311024,9441922121,9492861159,9440883354

# కంప్యూటర్ విద్యతోనే ఆలోచన విధానంలో మార్పు సాధ్యం.



జనసముద్రం న్యూస్, మాచర్ల, అక్టోబర్ 29.పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు కంప్యూటర్ ల్యాబ్ ఇనాగురేషన్ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్ చైర్మన్ యస్.రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా చైర్మన్ రాజు గారిని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం వారు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ రాజు సార్ మాట్లాడుతూ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వల్ల విద్యార్థుల్లో ఆసక్తి, ఇంట్రెస్టింగ్ నాలెడ్జ్ పెరుగుతుందని, విద్యార్దులకు ఉపయోగపడేలా అన్ని సాఫ్ట్వేర్ ప్రోగ్రామ్స్ అందుబాటులో ఉన్నాయి అని. విద్యార్థులు మంచి అవగాహన స్ఫూర్తితో ముందుకు రావాలని, వాటిని సద్వినియోగ పరుచుకొని వారు ఉన్నత స్థాయికి చేరుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు,యాజమాన్యం వారు ,రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు, హరిష్ చంద్ర, పాఠశాల ఇన్చార్జి లు గౌరీ, నాగజ్యోతి,బాజీ, శ్రీలక్ష్మి రెడ్డి, అంజి నాయక్, శ్రీనివాసరాజు,తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సోదరి నివేదిత భారతీయులందరికీ ఆదర్శప్రాయం




రాయచోటి- జనసముద్రం న్యూస్ అక్టోబరు,29 ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీ యుఎస్ అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోదరి నివేదిక జయంతిని ఈరోజున రాయచోటిలోని ఆపస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నజిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు మాట్లాడుతూ మహిళలకు విద్య అవకాశాలు కల్పించి వారి అభివృద్ధికితోడ్పడినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది.సిస్టర్ నివేదిత విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తారని అన్నారు అలాగే స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం ఉద్యమంలో పాల్గొని దేశం కోసం పోరాడారు. ఈమె జన్మించింది అమెరికా అయినప్పటికీ భారతదేశానికి వచ్చిభారతదేశం కోసం స్వధర్మాన్ని వీడి భారతీయతను స్వీకరించి స్వామి వివేకానంద ని బోధనలకు ఆకర్షితరాలై దేశం కోసం నిస్వార్థంగా పనిచేశారు.దేశంలో ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు అనేక సేవా కార్యక్రమాలు చేసి సేవకు మారుపేరుగా ఈ మహనీయురాలిని కీర్తించవచ్చని కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శి ఈ మధుమతి మాట్లాడుతూ సోదరి నివేదిత భారతీయులందరికీ ఆదర్శప్రాయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కవిత ,జిల్లా కో కన్వీనర్ శైలజ, జిల్లా కార్యదర్శి గీత, ఉపాధ్యాయులు అపర్ణ తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకకు హాజరైన రామ్ తేజ్ గౌడ్

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 (పామిడి )
గుంతకల్లు మున్సిపాలిటీ లోనీ ఆంథోని స్ట్రీట్ వాస్తవ్యులు జీలాన్ పిలుపుమేరకు వివాహ కార్యక్రమనికి టీడీపీ యువ నాయకుడు ఆర్. రామ్ తేజ్ గౌడ్ పామిడి మండలం ఎద్దుల పల్లె రోడ్డు, రైల్వే గేట్ దగ్గర ఉన్న రహమాత్ కల్యాణ మండపం నందు, వివాహానికి ముఖ్య అతిధిగా హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలిపారు.




## క్యాట్ ఫలితాల్లో రాయచోటి శ్రీచైతన్య సి.బి.యస్.సి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

రాయచోటి – జనసముద్రం న్యూస్ అక్టోబరు,29
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ సమీపంలోని శ్రీచైతన్యఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూ ల్,సి.బి.యస్.సి విద్యార్థులు క్యాట్–24 మొదటిస్థాయి పరీక్షాఫలితాల్లో 170 మంది అర్హత సాధించారు.ఈ సందర్భం గా ఉమ్మడికడప జిల్లా డివిజన్ ఎ.జి. యం డి.రమణయ్య ,ప్రాంతీయ సంచాల కులు పి.మహబూబ్ భాషా విడుదల చేసిన ఒక ప్రకటనలో విద్యా ర్థులకు అభినందనలు తెలియజేశారు.పోటీపరీక్ష ఏదైనప్పటికీ శ్రీచైతన్య విద్యార్థులే అత్యు త్తమ ప్రతిభ కనబరచడడానికి కారణం అంకితభావంతో పనిచెసే ఉపాధ్యాయు లు ఒక ఎత్తైతే యాజమాన్యం నిపుణు లతో ప్రత్యేక బోధనా నైపుణ్యాలను ప్రవే శపెట్టి ఆధునిక విద్యావిధానాన్ని అంది పుచ్చుకుని ఎప్పటికప్పుడు ఆయా సబ్జె ద్ధుక్టులను నిష్ణాతులతో మదింపు చేసి అకడమిక్ ప్లానైతేనేమి,లాజికల్ అండ్ అనలెటికల్ థింకింగ్ ,ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి నైపుణ్యాలతో కూడిన ప్రొగ్రామ్ లు పాఠశాల స్థాయి నుంచే పరిచయం చేయడం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కళాభారతి కో–ఆర్డినేటర్ కుటుంబరావు వైస్ ప్రిన్సిపాల్ కె.జీవానందం డీన్ శివ ప్రసాద్ ఐ–కాన్ ఇన్ చార్జి నర్సింహులు ఎ.ఒ.లుజి.రవి,రెడ్డి శేఖర్ లు పాల్గొ న్నారు.



## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీ సీఈవో ఓబులమ్మ

రాయచోటి, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 29:–
కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పీ సీఈవో ఓబులమ్మ మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్లల గురించి జెడ్పి సీఈఓ చర్చించారు.



## ప్రతి కుటుంబనికి "టీడీపీ నమోదు సభ్యత్వం"ఒక భరోసాలాంటిది

### -పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి,

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 ( పామిడి రూరల్ )
పామిడి మండల పరిధి లో ఉన్న గ్రామ ప్రజలకు, టీడీపీ నమోదు సభ్యత్వం ప్రతి కుటుంబానికి అవసరం అన్నారు. ప్రతి ఒక్కరు రూ.100 రుసుముతో టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోవా లని, పామిడి పట్టణ టిడిపి మండల కన్వీనర్ ముసలి రెడ్డి ఆధ్వర్యంలో ఎదురూరు గ్రామంలో టీడీపీ సభ్యత్వం నమోదు గ్రామ ప్రజలకు చేయించారు. సభ్యత్వం తీసుకున్నవారు ప్రమాదవశాత్తు మరణించిన వారికీ బీమా సహాయంగా 2. లక్షల రూపాయలు ఉండేదని ప్రస్తుతం 5 లక్షలకు పెంచారు. మీ కుటుంబ సభ్యులకు భద్రత ఉంటుందని వెల్లడించారు. మరణించిన వారికి మట్టి ఖర్చులకోసం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన పిల్లల కోసం ఉన్నత చదువులు అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, ఎదురూరు సుంకప్ప, నాయుడు, రామాంజనేయులు సూరి,పలువురికి సభ్యత్వ నమోదు చేయించారు.

## అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్. 29.
దీపావళి ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా, బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గుడివాడలో దొండపాడు కాలువ సెంటర్ వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పోలీస్ అధికారులు, ఫైర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. బాణాసంచా దుకాణాలు వద్ద అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్పందించి అత్యవసరంగా ప్రమాదాలు నివారించేందుకు తగిన నీటి వనరులు ఉండాలని, ఇక్కడ సమీపంలో కాలువ నుండి ఫైర్ ఇంజన్ తో నీటి సరఫరా డెమో కలెక్టర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచాలని, అత్యవసర వైద్య పరిస్థితి ఎదుర్కొనేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు సూచించారు. సమీప కరెంటు పోల్స్ నుండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు సిబ్బందిని విధుల్లో ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు భద్రత ఏర్పాట్లు పరిశీలించారు.గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం, సహాయ ఫైర్ అధికారి జే ఆంజనేయులు, తాసిల్దారు వీ రామకోటేశ్వరరావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## ఆ ఆర్టీసీ డ్రైవర్ కు అండగా నారా లోకేష్

**బస్సు ఆపి రోడ్డుపై దేవర సాంగ్ కు డ్రైవర్ డ్యాన్స్**

**ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసిన ఆర్టీసీ**

**విషయం తెలుసుకున్నమంత్రి నారా లోకేష్ మళ్లీ నీకు ఉద్యోగం వస్తుందని**

**ఆమెరికా నుంచి మంత్రి మెస్సెజ్**



జనసముద్రంన్యూస్, అక్టోబర్29, అమరావతి.
రెండు రోజుల క్రితం కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపో నుంచి రావుతులపూడి నుంచి విద్యార్థులను తీసుకుని బస్సు తునికి ప్రయాణం మొదలయింది. అయితే, కోడూరు సమీపంలో సింగిల్ రోడ్డు ఉండడంతో అదే దారిలో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్ ఆగిపోయింది. దాంతో బస్సు అక్కడే ఆపేయడంతో ఆర్టీసీ డ్రైవర్ లోవరాజు బస్సు ముందు దేవర సినిమా పాటలకు డ్యాన్స్ చేశాడు. ఈ వీడియోను కొందరు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. దీంతో బస్సు డ్రైవర్ ను ఆర్టీసీ అధికారులు సస్పెండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్ సస్పెండ్ అయిన విషయం అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ తెలిసింది.. దీనిపై ఆర్టీసీ ఉన్నతాధికారుల నుంచి వివరాలు సేకరించారు.. బస్సు ఎందుకు ఆగిందని?, డ్యాన్స్ వేసిన ఘటనపై ఆరా తీశారు. ట్రాక్టర్ బస్సును ఆపిందని లోవరాజు చెప్పారు. ఆ సమయంలో సరదాగా డాన్స్ చేసానని, డ్రైవింగ్ తన పని అని చెప్పాడు. అయితే ట్రాక్టర్ ఆగినప్పుడే బస్సును ఆపినట్లు ఆర్టీసీ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. అతని తప్పు లేనప్పటికీ డ్రైవర్‌ను సర్వీసు నుంచి తొలగించారని తెలుసుకున్న మంత్రి లోకేశ్ తాజాగా సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా డ్రైవర్ ఉద్యోగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదంటూనే ఆయనకు మరో బంపరాఫర్ కూడా ప్రకటించారు. డ్రైవర్ సస్పెన్షన్ ఆర్డర్స్‌ను ఎత్తివేస్తారని.. ఆయన వెంటనే తన ఉద్యోగంలో చేరొచ్చని తెలిపారు. అలాగే తాను అమెరికా నుంచి రాగానే.. ఆర్టీసీ డ్రైవర్ లోవరాజును పర్సనల్‌గా కలుస్తాను అంటూ ట్వీట్ చేశారు లోకేష్. ఇక ఈ ట్వీట్ ను చూసిన నెటిజన్లు మంత్రి లోకేష్ పై పెద్ద ఎత్తున ప్రశంసలు కురిపిస్తున్నారు. పెద్ద మనస్సుతో స్పందించి ఆర్టీసీ డ్రైవర్ లోవరాజుకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా జరిగిన సిస్టర్ నివేదిత 158వ జయంతి ఉత్సవాలు

### ఆడిటోరియం ను ప్రారంభించిన జూలకంటి అక్కిరెడ్డి



జనసముద్రంన్యూస్, అక్టోబర్29, మాచర్ల,పల్నాడు జిల్లా.స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో 29. 10. 2024 మంగళవారం ఉదయం 10 గంటలకు సిస్టర్ నివేదిత 158వ జయంతి ఉత్సవాల సందర్భంగా మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమం నందు స్వామి వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్స్ సెంటర్ ను ప్రారంభించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల లో విద్యార్థులు విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, కంప్యూటర్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ఈ ఆడిటోరియంను ప్రారంభించినట్లు గోవింద రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన జూల కంటి అక్కి రెడ్డి హాజరై ఆడిటోరియం దాతలు హ్యాపీ ఆర్ట్ ఫౌండేషన్ రామకృష్ణ మరియు అన్నపురెడ్డి తిరుపతిరెడ్డి రెంటచింతల వాస్తవ్యులు తుమ్మ జోజిరెడ్డి, అల్లం ప్రతాపరెడ్డి మరియు మాచర్ల ప్రముఖ వైద్యులు గుర్రం రాజశేఖర్ రెడ్డి తో కలిసి హ్యూమన్ ఎక్సలెన్స్ ఆడిటోరియంను ప్రారంభించారు .ఈ సందర్భంగా అతిథులు మరియు దాతలు మాట్లాడుతూ మాచర్ల మరియు తదిత గ్రామ ప్రజలకు మెట్టు గోవిందరెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు ఎక్సెన్స్ ఆడిటోరియంను ప్రారంభించటం అందులో మమ్ములను భాగస్వామ్యం చేసినందుకు చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు .అంతేకాకుండా.మెట్టు గోవింద రెడ్డి మూడు పూటలా నిత్యం అన్న దానం చేయడం, విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు ప్రయత్నించడం, రక్తదానం చేయడం ,అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం, ప్రజలకు ఎక్కడ సేవ అవసరమో అక్కడ గుర్తించి వారికి అన్నివేళలా అందుబాటులో ఉండటం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఈ స్వామి వివేకానంద సేవాశ్రమానికి మరిన్ని సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలిపారు. అనంతరం హ్యూమన్ ఎక్సలెన్స్ ఆడిటోరియం దాతలను ముఖ్య అతిథులు గోవింద రెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం అందరికీ భోజన ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబాధ్యక్షులుగా జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల టీచర్ రత్నం టీచర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీహర్ష కళాశాల డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, రామా టాకీస్ జానీ భాషా , రిటైర్డ్ హెచ్ఎం పాపి రెడ్డి, అందుగుల చంద్రయ్య , రామాంజి, చంద్రా రావు ,చెన్నా రెడ్డి, లాల్ సాహెబ్, వాసవి క్లబ్ ఆర్యవైశ్య నేతలు లక్ష్మీ , పరిటాల ధనలక్ష్మి , శ్రీ హర్ష కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## బదిలీ పై వెళ్తున్న ఈఓఆర్డి శశికళ కి సన్మానం



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 ( పామిడి )
పామిడి మండలం లో ఉన్నటువంటి ప్రభుత్వ ఎంపీడీవో కార్యాలయం నందు ఐదు సంవత్సరాలు పనిచేసి, యాడికి మండలం కు బదిలీగా వెళ్తున్న ఈఓఆర్డి, శశికళ కి ఈరోజు వీడ్కోలు పలుకుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాళ్యం సర్పంచ్ రామాంజనేయులు, మరియు మండల కన్వీనర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



## టీడీపీ సభ్యత్వ నమోదు ప్రతి కుటుంబానికి అవసరం

### -పామిడి సీనియర్ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 ( పామిడి )
గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి నగర పంచాయతీ లోని ఒకటి,రెండు వార్డులు కొండాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, మాజీ టౌన్ కన్వినర్ బొమ్మ మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శి పసుల శ్రీరాములు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి కరూరు శివ శంకర్, టౌన్ యూత్ లీడర్ 4 వార్డు రవి, కాలాపురం సుంకిరెడ్డి, మరియు కొండాపురం గ్రామస్థులు వలిపి రామాంజినేయులు, రంగస్వామి, మండ్ల రాజు,శ్రీరాములు, ప్రసాద్, మారుతి, రంగా, షేక్షవాలి, వై. రమేష్, నరసప్ప, లక్ష్మన్న, లక్ష్మయ్య, మరియు ఐటీడీపి సభ్యులు ఆవుల శివ, పురుషోత్తం తదితరులు హాజరయ్యారు.






## వరద బాధితులకు, "ఆంధ్ర రాష్ట్ర ప్రైవేట్ స్కూల్".. యాజమాన్యాలు 65 లక్షలు చెక్కును అందజేత

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు.. ప్రవేట్ స్కూల్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు.. "విక్టరీ స్కూల్ నర్సింహారెడ్డిని".. అభినందించడం జరిగినది**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 29 జనసంద్ర న్యూస్
అమరావతి న్యూస్: వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల తరపున ఆ సంఘం యొక్క రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ విక్టరీ నరసింహారెడ్డి మరియు సంఘ నాయకులందరూ కలసి ముఖ్యమంత్రి గారికి 65 లక్షల రూపాయలు చెక్కును ముఖ్యమంత్రి కార్యాలయంలో అందించడమైనది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారు విక్టరీ నరసింహారెడ్డి ని ప్రత్యేకంగా అభినందించడమైనది. అలాగే విద్యా కానుకను మరియు విద్యాపరమైనటు వంటి విషయాలు అడగగా ముఖ్యమంత్రి వారు సానుకూలంగా స్పందించారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యను అందిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ని కలవడం చాలా సంతోషంగా ఉందని విక్టరీ స్కూల్ నరసింహారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.



## పామిడి బోగేశ్వర స్వామి ఆలయన్ని పరిశీలించిన ఆర్ఆర్ రమేష్

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 ( పామిడి )

పామిడి పట్టణం నందు ఉన్న శ్రీ బోగేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పు, అని ప్రజలు నమ్ముతారు. గుంతకల్లు నియోజకవర్గం, టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండల సమన్వయ కర్త ఆర్ ఆర్ రమేష్, ఆలయ సమస్యలను, పనులను ఆలయ కమిటీ అర్చకులకు మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈ ఓ కి ఆలయ గర్భగుడి,ప్రధాన ద్వారం, రాజగోపురం నిర్మాణంలో తగు సూచనలు చేప్పారు.



## జాతీయ స్థాయి కబడ్డీకి.. "హెచ్ ఎం ఎం హై స్కూల్".. విద్యార్థి ఎంపికైన స్వామి.

**- ఈ విద్యార్థిని పలువురు ఉన్నత అధికారులు అభినందించడం జరిగినది**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 29 జనసముద్రం న్యూస్


అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణమునందు జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు స్థానిక హెచ్ఎంఎం ఉన్నత పాఠశాల విద్యార్థి మద్దిలేటి స్వామి ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణ్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 27 నుంచి 29 వరకు అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి కడప జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. అందులో జాతీయస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారుడు మద్దిలేటి స్వామిని,మద్దిలేటి కి కబడ్డీలో ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణ్ వర్మను ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి అరుణకుమారి,ఐపిఈ భానుమూర్తి రాజు అభినందించారు.



## సంగీత విజ్ఞాన్ డా. కమలహాసనరావు కు ఘన సన్మానం

జనసముద్రంన్యూస్, అక్టోబర్29, మాచర్ల, పల్నాడు జిల్లా.

సంగీత విజ్ఞాన్, ప్రముఖ సంగీతాభిలాషి డాక్టర్ ముటుకుల కమలహాసన్ రావు ను చిలకలూరిపేట కు చెందిన పద్మ విభూషణ్ డా. ఎస్పీ బాలసుబ్రమణ్యం మెమోరియల్ గాన కళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి తెలుగు సినీ పాటల పోటీల కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన డాక్టర్ కమలహాసన్ రావును మాజీ మంత్రివర్యులు, చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, కమిటీ నిర్వాహకులు ఘనంగా పూలమాలతో సత్కరించి మెమెంటో బహుకరించారు. సన్మానం పొందిన డాక్టర్ కమలాసరావును పలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అభినందించారు.





## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 4 వరోజు అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,అక్టోబర్:29 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు దాతల సహకారంతో అయ్యప్ప భక్తస మాజం కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడు తుంది.. 4వరోజు దాతలు లేని కారణంగా అయ్యప్ప భక్త సమాజం పేరు మీద జరుగు తుంది ఆలయ చైర్మన్ గురుస్వామి సబ్బేళ్ల రామారెడ్డి స్వామి తెలియజేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాములు కి భిక్ష పెట్టె దాతలు ఎవరైనా ఉంటే ఇంకా కొన్ని డేట్స్ మాత్రమే ఉన్నాయి. వాటి వివరాలు కోసం మాకమిటీ వారిని సంప్రదించండి. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది.అని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించాలి అని కోరారు...

# తెలంగాణాలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రం

## మహేశ్వరం శివగంగ రాజ రాజేశ్వరాలయం



తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రాల్లో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం లోని శ్రీ శివగంగ రాజేశ్వరాలయం ఒకటి. ఇక్కడి శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం వేముల వాడ,కాళేశ్వరం, కీసరగుట్ట తో సరితూగగల చారిత్రక నేపథ్యం ఉన్న గొప్ప క్షేత్రం. ఈ దేవాలయాన్ని మొదట కాకతీయులు నిర్మించగా గోల్కొండ చివరి నవాబు అబ్దుల్ హసన్ తానీషా కాలం నాటికి శిధిలావస్థకు చేరింది. తానీషా కొలువులో మహా మంత్రి, సేనాధి పతులు గా పనిచేసిన అక్కన్న-మాదన్నలు 1672-1680 మధ్యకాలంలో పునరుద్ధ రించినట్లు చరిత్ర తెలుపు తో%శీ%ది. మహేశ్వరం శివగంగ రాజ రాజేశ్వరాలయం లో ప్రతి మహా శివరాత్రికి ఐదురోజుల పాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లాతో పాటు హైద్రాబాద్ జంటనగరాలు, పొరుగునే ఉన్న మహబూబ్ నగర్ , నాగర్ కర్నూల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. దేవతల మూలంగా ప్రాముఖ్యత పొందిన ప్రాంతాన్ని పుణ్య క్షేత్రమని, నీటివల్ల ప్రసిద్ధి చెందిన ప్రాంతాన్ని తీర్థ మంటారు. మహేశ్వరం" క్షేత్రం గా తీర్థ%శీ%గా పేరుగాంచింది. శివగంగ మధ్యలో రాజరాజేశ్వర స్వామీ ఆలయం, శివగంగ చుట్టూ మరో 16 శివాలయాలతో ఈ క్షేత్రం చారిత్రకంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివగంగ పుష్కరిణి నీటితో అభిషేకించి మారేడు దళాలతో పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాడ నమ్మకం. రాజరాజేశ్వర స్వామి నామాన్ని స్మరిస్తే ఏడు జన్మలు పాపం పోతుందని మరో నమ్మకం.రాజరాజేశ్వర స్వామి గర్భాలయం కింది భాగంలో రాజరాజేశ్వరిదేవి అమ్మవారు భక్తుల పూజలందు కుంటున్నారు. మహాశివరాత్రి రోజు రాజరాజేశ్వరుణి దర్శించుకుంటే సకల భోగ భాగ్యాలు కలుగుతాయని ఒక్క మారేడ ఆకు సమర్పిస్తే మూడు జన్మల పాపం తొలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. మహేశ్వరం రాజరాజెశ్వరస్వామి శివగంగ పుష్కరిణి లో స్నానమాచరిస్తే సమస్త భూత ప్రేతాది, గ్రహచార బాధలు, సమస్త వ్యాధులు తొలగి పోతాయన్న నమ్మకం ప్రచారంలో ఉన్నది అక్కన్న-మాదన్నలచే పునరుద్ధరించ బడిన మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వరాలయం 1687లో ఢిల్లీ పాదుషా , ఔరంగజేబు గోల్కొండను ముట్టడించిన అనంతరం ఇక్కడి దేవాలయాలు ,చారిత్రక కట్టడాలు ధ్వంసం చేయబడ్డాయి. తిరిగి 1981 లో భక్తులు ఆలయాన్ని పునరుద్ధరించి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి యేటా భక్తుల స%శీ%ఖ్య పెరుగుతుంది. ఆలయానికి ఇలా చేరుకోవచ్చురంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి దేవాలయం హైద్రాబాద్ నగరానికి కేవలం 30 కీ.మీ దూరంలో హైద్రాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి పక్కనే ఉంది. ఈపుణ్య క్షేత్రానికి నగరంలోని చార్మినార్, కోఠి, ఉమెన్స్ కాలేజీ , అఫ్జల్ గంజ్, శంషాబాద్ , ఇబ్రహింపట్నం సేకింద్రాబాద్ ల నుండి సబర్బన్ బస్సులు ద్వారా చేరుకోవొచ్చు. మహాత్మాగాంది బస్సు స్టేషన్ నుండి కల్వకుర్తి, అచ్చంపేట ఆర్టిసి బస్సు ల ద్వార తుక్కుగూడ చేరుకొని ఆటోలు , ప్రైవేటు వాహనాల ద్వార ఆలయానికి చేరుకోవొచ్చు. స్వతంత్ర జర్నలిస్ట్ కట్టెకొమ్ముల జగన్ రెడ్డి

# ప్రభుత్వ మహాలక్ష్మి (వంట గ్యాస్) పథకం పూర్తిస్థాయిలో అమలు జరిగేటట్లు జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలి.

**హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ గారికి గ్రీవెన్స్ డే లో వినతి పత్రం అందజేసిన గ్యాస్ వినియోగదారులు.**

**రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ.**



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 హుజూర్నగర్ నియోజకవర్గం ప్రతినిధి అలవాల రవికుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన 6 గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం (వంట గ్యాస్) పథకం వర్తించక చాలామంది పేద గ్యాస్ వినియోగదారులు ప్రతిరోజు మున్సిపల్ ఎంపీడీవో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల చుట్టూ గ్యాస్ ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నప్పటికీ వారి సమస్య పరిష్కారం కావడం లేదు. గ్రీవెన్స్ డే లో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో గ్యాస్ వినియోగదారులతో కలిసి హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి మహాలక్ష్మి పథకం వర్తించక ప్రజలు పడుతున్న అనేక ఇబ్బందులు బాధల గురించి వివరించి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అలాగే హుజూర్నగర్ ఎంపీడీవో గారిని కూడా కలిసి మహాలక్ష్మి పథకం వర్తించని సమస్యను వివరించి పరిష్కరించాలని సాఫ్ట్వేర్ లో వస్తున్న సమస్యలను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పరంగా న్యాయం చేయాలని కోరారు. ఇట్టి విషయాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారికి వాట్సాప్ ద్వారా మన్సూర్ అలీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ వినియోగదారులు కొత్తపల్లి సీతమ్మ ఎన్ కొండలు లక్ష్మి రాములమ్మ సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా పై అమెరికా దౌర్జన్యం నశించాలి-: సిఐటియు



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29 క్యూబా ప్రజలకు అండగా నిలబడదాం. అక్టోబర్ 29న రాష్ట్రవ్యాప్త సంఘీభావ ప్రదర్శనలో భాగంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ చేపట్టి, క్యూబా ప్రజలకు అండగా నిలబడి వారికి సంఘీభావం తెలుపనైనది. సిఐటియు మండల కన్వీనర్ కామ్రేడ్ అంబటి లక్ష్మణ్ మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాద దేశం క్యూబా పై విధించిన ఆర్థిక, వాణిజ్య మరియు ఆర్థిక దిగ్బంధనానికి ముగింపు పలకాలని, గత 63 సంవత్సరాలుగా క్యూబా ప్రజలను ఆర్థికంగా నష్టపరిచింది చాలని, దుర్బుద్ధి కలిగిన అమెరికా క్యూబాను అన్ని విధాలుగా దివాలా తీపించిందని, అనేక కొత్త కొత్త నిబంధనలు ఆంక్షలు జారీ చేస్తున్నదని, ఈ దిగ్బంధనం యొక్క ప్రధాన లక్ష్యం, ఆకలితో క్యూబా ప్రజలు మరణిస్తే, ప్రజలు వారి అధికారులకు వ్యతిరేకంగా తిరగబడతారని, కానీ ఈ దుష్టపన్నాగం నెరవేరలేదు. క్యూబా ప్రజలు దైనందిన జీవితాన్ని గడపటానికి, నిత్యవసరాల కొరత వల్ల, అంతులేని కష్టాలు ఎదుర్కొంటున్నారు.అక్టోబర్ 28,29 తేదీలలో క్యూబా పై విధించిన క్రిమినల్ నిర్బంధాన్ని తొలగించే నిర్మాణం పై ఐక్యరాజ్యసమితి మరోసారి చర్చిస్తుంది. ప్రపంచ శాంతి నెలకొల్పడానికి, సామ్రాజ్యవాద అమెరికా దేశం, తన దుర్మార్గపు ఆలోచనకు ముగింపు పలకాలని కామ్రేడ్ కూకట్ కారు బుచ్చయ్య సీనియర్ సిఐటియు నాయకులు కోరారు. ఈ సిఐటియు మండల నాయకులు కామ్రేడ్ దాసండ్ల రాజన్న, కిషన్, భీంరావ్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్

**- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా మెంచు నగేష్ బాధ్యతలు స్వీకరణ**

**- జిల్లా కలెక్టర్, గారి సలహాలు సూచనలు, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో**

**- అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి విశేష కృషి చేస్తా.**

**- అదనపు కలెక్టర్ మెంచు నగేష్**



మెదక్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29 (జనసముద్రం న్యూస్ ):-మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన మెంచునగేష్ మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ .మెంచు నగేష్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలనలో కలెక్టర్ గారి సూచనలు సలహాలు పాటిస్తూ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నర్సాపూర్ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అదనపు కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన మెంచు నగేష్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పూల బొకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# పదవి విరమణ సన్మానసభలో పాల్గొన్న జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్



జనసముద్రం న్యూస్ కరీంనగర్ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగం పొందిన నాటి నుండి పదవి విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని హుజురాబాద్ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్ పటేల్ అన్నారు.ములుగు జిల్లా రవాణా అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ సిరాజ్ ఉర్ రెహమాన్ పదవి విరమణ కార్యక్రమాన్ని భూపాల్ పల్లి జిల్లా మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వెళ్ళినారు. హుజురాబాద్ అనేక సేవలు నిర్వహించి అందరితో కలిసి మెలసి ఉండి ప్రజాప్రతినిధుల మన్ననలు పొందాలని తెలియజేశారు.



## కొలిపాక లక్ష్మి గారికి

## 110 వ సంవత్సరాల సందర్భంగా ఘన సన్మానం

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ – 29

తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కొలిపాక లక్ష్మీ గారు 110 సంవత్సరాల లో అడుగు పెట్టింది. సాధారణంగా మనిషి 70–80 సంవత్సరాలు జీవిస్తేనే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం అలాంటిది కలిపాక లక్ష్మీ గారు 110 సంవత్సరాలు జీవించడం గొప్ప అని వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు చెపుతున్నారు. 110 వ పుట్టినరోజు వేడుకలు కొడుకులు బిడ్డలు కోడళ్ళు మనవడు మనవరాలు ఎంతో ఘనంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరిపారు.కొడుకులు కోడళ్ళు బిడ్డలు మనవడు మనవరాలు లక్ష్మి గారి పాదాలకు నమస్కరించి ఆశీర్వచనం తీసుకున్నారు..

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన

**- ఎంఆర్ఎస్ యువసేన అధ్యక్షుడు మన్నె సాయి చరణ్**

**- సేవా కార్యక్రమాలు మరింతగా పెంచాలి మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**- సాయి చరణ్ కు ఎల్లవేళలా నా ఆశీస్సులు ఉంటాయి మంత్రి**



మెదక్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29 ( జన సముద్రం న్యూస్):– కొల్చారం మండలం నే కాకుండా , నర్సాపూర్ నియోజకవర్గంలో, అందోల్ నియోజకవర్గం లో ప్రజల్లో మంచి సేవా కార్యక్రమాలను మరింతగా పెంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ఎంఎస్ఆర్ యువసేన అధ్యక్షులు మన్నె సాయి చరణ్ కు సూచించినట్లు తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయిపేట గ్రామానికి చెందిన మన్నె సాయిచరణ్ ఎంఎస్ఆర్ యువసేన ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. తన యువసేన ద్వారా ఇటీవల పలు గ్రామాలలో శ్రీ దుర్గా భవాని మాత విగ్రహాలను విరాళాలు ఇప్పించారు. అలాగే దుర్గామాత మంటపాల నిర్మాణానికి ఆర్థిక సహాయం కూడా అందజేశారు. అలాగే నిరుపేద కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే వారికి ఆర్థిక సాయం కూడా సాయి చరణ్ అందజేస్తున్నారు. దేశ నాయకుల విగ్రహాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా మంత్రి పిలుపుమేరకు ఎంఎస్ఆర్ యువసేన అధ్యక్షులు మన్నె సాయిచరణ్ సంగారెడ్డిలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ను ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు, భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను సాయి చరణ్ కు నా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారని సాయి చరణ్ అన్నారు.





## ఓదెలుకు అంబేద్కర్ నేషనల్ అవార్డు

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్29)

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన అంబేద్కరిస్ట్ మాడ్గుల ఓదెలుకు అంబేద్కర్ నేషనల్ అవార్డు లభించింది. ఈ మేరకు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఈ అవార్డును అందించారు. గత 30 సంవత్సరాలుగా మాడ్గు ల ఓదెలు అంబేద్కర్ సంఘాల్లో పనిచేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డాడు. దళితుల్లో నెలకొన్న ఎన్నో సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి బహుజన సాహితీ అకాడమీ ఈ అవార్డును అందించింది. ఈ సందర్భంగా మాడ్గు ల ఓదెలు మాట్లాడుతూ.. అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. మునుముందు బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఉత్సాహంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓదెలు పనిచేస్తున్నారు.



### సర్ధార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి సందర్భంగా మానుకోట జిల్లా

### ఎం ఎస్ పి మహిళా అధ్యక్షురాలు ఎండి రజియా అవార్డు అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29

హైదారాబాద్ లో త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన సర్ధార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా నేను చేసిన సేవలను గుర్తించి హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు సర్ధార్ వల్లభాయ్ పటేల్ అవార్డును నాకు అందించినందుకు స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే హునేను అవార్డు తీసుకోవడానికి నా ఉద్యమ గురువు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను,

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

**నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ**

**సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, బిసి,ఎస్సీ,ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని అన్నారు.ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియ జేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలను జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పురోగతిని జిల్లా వారీగా ఏరోజుకు ఆ రోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ గా ఉండే విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం ఎంతో ముఖ్యమని అన్నారు.అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు.మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,(రెవెన్యూ) డేవిడ్, జడ్పీ సీఈవో పురుషోత్తం,జడ్పీ నర్మద, సిపిఓ సుబ్బారావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు,డిఏఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పురపాలక సంఘాల కమిషనర్లు, శాంత కుమార్,రవీందర్, వేంకటస్వామి, నరేష్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మేప్మా పిడి , ఎంపీడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి : జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య.

**విజయవంతంగా పూర్తి అయిన పోలీస్ బ్యాట్మింటన్ టోర్నమెంట్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య .పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బ్యాట్మింటన్ టోర్నమెంట్ తొర్రుర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. రెండు రోజులుగా కొనసాగిన పోటీలో పోలీస్ సిబ్బంది ఎంతో ఉత్సాహం తో పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధి గా జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య హాజరు అయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలొ భాగంగా నిర్వహించిన బ్యాట్మింటన్ పోటిల్లో గెలుపొందిన వారిని ఈరోజు బహుమతులు ఇవ్వడం జరిగిందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, ఏ ఆటలోనైనా గెలుపు,ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలి అన్నారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం మన చెంతకి చేరితుందని అని అన్నారు. పోలీస్ సిబ్బంది లొ ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారు అని వారు వారి క్రీడా స్ఫూర్తిని బయటకు తీసుకురావాలి అని అన్నారు. భవిష్యత్తు లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి దోహద పడుతాయి అయన అన్నారు. తొర్రూరు డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో గెలుపొందిన సీఐ జగదీష్ కానిస్టేబుల్ రాజు మురళీధర్ రవీందర్ తో పాటు విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు.



# కంబాలపల్లి గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో డీఎస్సీ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29

మహబూబాబాద్ మండల కేంద్రంలోని కంబాలపల్లి గ్రామంలో డీఎస్సీ ఉపాధ్యాయులకు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ నూతన ఉపాధ్యాయులకు గణ సన్మానం చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ యువ తెలంగాణ విద్యార్థుల గురించి ఆలోచించి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల వ్యవధిలోనే డీఎస్సీ నిర్వహించి నూతనంగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులకు పోస్టింగులు ఇవ్వడం అనేది చాలా సంతోషకరమని కొనియాడారు ,అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే కచ్చితంగా కట్టుబడి ఉంటుందని విద్యార్థుల భవిష్యత్తు కోసం వారు చదివిన చదువులకు న్యాయం చేకూర్చేలా ప్రతి యేట డీఎస్సీ నిర్వహిస్తారని అలాగే ఖచ్చితంగా కష్టపడి చదివిన ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు డీఎస్సీ లో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు గత బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ కేసీఆర్ పది సంవత్సరాలు ఒక్క డీఎస్సీ నిర్వహించకుండా అనేకమంది విద్యార్థిని విద్యార్థుల చావులకు కారణమయ్యారని వారి యొక్క అవినీతి సొమ్మును సంపాదించుకోవడానికి సరిపోయిందని, ఈ యొక్క పది సంవత్సరాలు పూర్తిగా తెలంగాణ విద్య వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని ,ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా విధ్వంసానికి గురి చేశారని ధ్వజమెత్తారు ఇప్పుడు ఉన్నటువంటి మన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ స్కూళ్లలో ఎలాంటి ఉపాధ్యాయుల కొరత లేకుండా విద్యార్థులకు ఒక మంచి చదువును ఆహారాన్ని అందించే విధంగా చర్యలు చేపడుతుందని అందరూ కష్టపడి బాగా చదివి వారి యొక్క లక్ష్యాలను చేరుకోవాలని, కష్టపడి చదివిన ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు , మళ్లీ తెలంగాణలో ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో ప్రభుత్వ పాఠశాలలకు గాని కళాశాలలకు గాని పూర్వ వైభోగాన్ని తీసుకొస్తామని విద్యార్థులకు ఎలాంటి అవకతవకలు లేకుండా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ ,మాజీ ఎంపిటిసి, మరియు పలు వార్డుల వార్డు మెంబర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# వీణవంక నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల కనకయ్యకు ఎల్ వో సి అందజేత

జన సముద్రం న్యూస్ (హుజురాబాద్ అక్టోబర్ 29)వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల కనకయ్యకు ఈరోజు ఉదయం కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు రెండు లక్షల 50 వేల చెక్కును అందజేసినారు. ఈ చెక్కు అందజేసినందుకు ప్రణవ్ బాబుకు, కొమ్మిడి రాకేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాహెబ్ హుస్సేన్, పోతరవేన సతీష్ కుమార్, మద్దుల ప్రశాంత్, గెల్లు కొమురయ్య,మండల గట్టయ్య,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 30,అక్టోబర్,2024

## సీఎం రేవంత్ రెడ్డి కానుకతో దీపావళి పండుగకు ఆడపడుచుల ఆనం దోత్సాహాలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29
మన దేశంలో(ప్రతి కుటుంబంలో) మహిళలు సఖ భాగం కంటే అధికంగానే ఉంటారు. గత సంవత్సరం చివరిలో తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్టీసీ లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అప్పటి పిసిసి అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. గత 11 నెలలుగా ప్రజలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోంది. దీంతో ఆర్టీసీలో ప్రయాణ సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. ఈ కారణంగా పండుగలకు , పర్వదినాలకు మహిళలు పుట్టిళ్ళకు, పుణ్యక్షేత్రాలకు అధిక సంఖ్యలోని ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలు చేస్తున్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీలో ప్రజా రవాణా అధికమవుతూ వస్తోంది. పండుగల సమయంలో ఈ సంఖ్య ఇంకా పెరుగుతోంది. ఉచిత బస్సు సౌకర్యం పేద విద్యా ర్థినులకు వరంగా మారడంతో తల్లిదండ్రులు కూడాహర్షం వ్యక్తం చేస్తున్నారు.



గురువారం దీపావళి పండుగ కావడంతో తెలంగాణలో ఉన్న మహిళలు టిజిఆర్టిసి బస్సులలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఉచితప్రయాణం చేస్తూ ఆధార్ కార్డులు చూపిస్తూ ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులుశ్రీ రేవంత్ రెడ్డి గారికి ఆడపడుచులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## మరిపెడ ప్రభుత్వ హాస్పిటల్ ను తనిఖీ నిర్వహించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మరిపెడ మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. హాస్పిటల్లో ఉన్న బాధితులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు మరియు హాస్పిటల్ పరిశుద్ధ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కొనియాడారు..
ఈ కార్యక్రమంలో మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, గుగులతూ రవి, గుండగాని వెంకన్న, అఫ్జల్, దశ్రు నాయక్, యువ నాయకులు విజయ్ నాయక్, నరసింహారెడ్డి, సురేష్ నాయక్, నవీన్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కందికొండ జాతర ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని కందికొండ జాతరత సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ కందికొండ జాతరత దర్శనానికి వచ్చే భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకూడదు. అన్ని శాఖలు ప్రభుత్వ నిర్దేశాలను తప్పకుండా అమల్లో పెట్టాలి,కందికొండ ఉత్సవాల ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే గారు ఆదేశించారు. జాతర పనులు త్వరగా పూర్తి చేయాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వఅధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న మేలుకో - ఆరోగ్యాన్ని కాపాడుకో

**- విషపూరితమైన పురుగుమందులు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని.**
**- భూమిని కాపాడు-ఆరోగ్యాన్ని సంరక్షించు**
**- బీసీఐ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం**

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్29:
రైతన్న మేలుకో,,-ఆరోగ్యాన్ని కాపాడుకో
భూమిని కాపాడు-ఆరోగ్యాన్ని సంరక్షించు
బీసీఐ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి ఆర్థిక సహకారంతో.నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది బీసీఐ సిబ్బంది వంగ రఘు మాట్లాడుతూ అత్యంత విషపూరితమైన పురుగుమందులు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో క్యాన్సర్.జన్యుపరమైన హార్మోను పైన ప్రభావం కలిగిస్తాయని భావితరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని రైతులు అర్థం




చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పడం జరిగింది పర్యావరణంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు.జలచరాలు మరియు జంతువులకు ముప్పు వాటిల్లుతుంది అని రైతులకు తెలపడం జరిగింది అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ నినాదాలు,రైతన్న మేలుకో-ఆరోగ్యాన్ని కాపాడుకో రసాయనాలు వద్దు- సేంద్రియలు ముద్దు అంటూ నినాదాలు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది రావుల లత. మోహన్.రాజేందర్.రమేష్.మౌనిక మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## కంబాలపల్లి చెరువులో 6వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కంబాల చెరువులో కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారులకు ప్రతిష్టాత్మకంగా 100% ఉచిత చేప పిల్లలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మత్స్యకారులు నా దృష్టికి తీసుకు వచ్చినటువంటి అంశం చేప పిల్లలను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయాలని కోరగా సంబంధిత అధికారులతో నాయకులతో సంప్రదించి వారికి వెంటనే కొంతకాలం వ్యవధిలోనే బొచ్చ చేప పిల్లలు 25,2వేలు రొయ్య పిల్లలు 31,5 వేలు 63 వేల చాప పిల్లలను దాని యొక్క విలువ 1లక్ష 63వేల రూపాయల గల చాప పిల్లలను మంజూరు చేపించడం జరిగిందన్నారు
మహబూబాబాద్ నియోజకవర్గంలో మృత్తికారుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ నియోజకవర్గంలో మొత్తం 48 మత్స్యకారుల పరిశ్రామిక సహకార సంఘాలు రిజిస్ట్రేషన్ చేపించడమైంది అదే విధంగా మహబూబాబాద్, కేసముద్రం, గూడూర్, నెల్లికుదురు మండలాల్లో, అన్ని చెరువుల గాను 3వేల,593 వందల మంది మత్స్యకారుల చెరువులకు గాను 71 లక్షల 48 వేల విలువ కలిగిన మొత్తం 35 చెరువులకు గాను చేప పిల్లలను విడుదల చేసామన్నారు అదే విధంగా
ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ నాయకులు అలాగే మండల ఆధ్యక్షులు, పలు వార్డుల కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, మున్సిపాలిటీ, చైర్మన్ ,వైస్ చైర్మన్, అలాగే ప్రతినిధులు మత్స్యకార సంఘ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

## టిజిఎస్పీ కానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి:జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

హుజురాబాద్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29
రాష్ట్ర వ్యాప్తంగా టీజీఎస్పీ కానిస్టేబుల్స్ వారి హక్కుల కోసం నిరసన తెలిపే క్రమంలో ప్రభుత్వం కొన్ని చోట్ల అరెస్టులు కొంతమంది కానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటు వేయడం అత్యంత బాధాకరమని జనతాదళ్(సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు.
మంగళవారం హుజురాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో వాసు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుల్స్ తో పాటు వారి కుటుంబ సభ్యులు నిరసన తెలుపుతున్న క్రమంలో ప్రభుత్వం కొంతమందికానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటువేయడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ఆందోళననుప్రభుత్వంవారిఆవేదనగాగుర్తించాలన్నా




రు.తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల్లో అవలంబిస్తున్న ఏక్ పోలీస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి డిజిపిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వాసు కోరారు.
శాంతి భద్రతల విభాగంలో భాగమైన స్పెషల్ పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్ కు గతంలో మాదిరిగా ప్రభుత్వం రికార్డ్ పర్మిషన్ కింద సుమారు నాలుగు రోజుల వెసులుబాటు కల్పించడం ద్వారా కానిస్టేబుళ్లు కుటుంబ సభ్యులతో గడిపే వారని వారి బాగోగులు చూసుకునే అవకాశం ఉండేదని గుర్తు చేశారు.
పాత విధానాన్నే ప్రభుత్వం కొనసాగించి వారికున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, మారముల్లా కిరణ్, మొలుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా కలెక్టర్ వారు..!! ఓబులవారిపల్లి.. "రెవిన్యూ అధికారుల మతలబ్".. ఏంటో తెలియలేదు అయ్యా..!!

### భూమి హద్దులు చూపించరు..!! సమాధానం చెప్పారు..!!ఇది రెవెన్యూ అధికారులు తీరు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధ్యతరాలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
అక్టోబర్ 28 జనసముద్రం న్యూస్
అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం గ్రామానికి చెందిన గబ్బి వెంకటసుబ్బమ్మ అనే మహిళకు సంబంధించి గాదిల రెవెన్యూ పొలం సర్వేనెంబర్:- 112 లో ఐదు ఎకరాలు భూమి ఉంది.. పూర్తి హక్కులు కలిగి ఉన్నారు, అన్ని విధాల రెవెన్యూ రికార్డులు ఉన్నాయి. కోర్టు డిగ్రీ కూడా ఇచ్చింది..!! అయితే గతంలో



ఉన్న అధికారులు భూమి హద్దులు చూపించకుండా సర్వే సంబంధిత సర్వేయర్ అధికారులు సమాధానాలు చెప్పకుండా పేపర్లు కనిపించలేదని కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ ఉత్తర్వులను కూడా తుంగలోతొక్కి స్పందించడం లేదని వెంకటసుబ్బమ్మ ఆరోపిస్తున్నది, ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు చొరవ చూపి బాధితురాలికి భూమిని కొలిపించిన్యాయంచేయాలనిబాధితురాలు విలేకరుల వద్ద సమస్యల తన బాధను చెప్పుకోవడం జరిగినది

## లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ డ్రైవర్



జనసముద్రం న్యూస్,
అక్టోబర్ 29, అమరావతి.
డ్యూటీలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ బస్ మార్గ మధ్యలో రిపేర్ రావటం తో ప్రయాణికులకు బోర్ కొట్టకుండా ఉండేందుకు 'దేవర' సినిమా లోని పాటకు బస్సు ముందు డాన్స్ చేయడంతో ఆర్టీసీడిఎంఅతన్ని సస్పెండ్ చేయడం జరిగింది. విషయం తెలిసిన నారా లోకేష్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సస్పెన్షన్ ఎత్తివేయించారు. దీంతో తిరిగి డ్రైవర్ని విధుల్లోకి తీసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్ లోవరాజు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## కొండలమ్మను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.29.
ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీకొండలమ్మ అమ్మవారినీ మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుదర్శించుకున్నారు

## మాచర్లలో వివేకానంద హ్యూమన్ ఎక్సెంట్ ఆడిటోరియం ప్రారంభం



జనసముద్రం న్యూస్, అక్టోబర్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల.
మాచర్లలో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వివేకానంద హ్యూమన్ ఎక్సెన్స్ ఆడిటోరియంను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి యువ నేత జూలకంటి అక్కిరెడ్డి, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడిటోరియం నందు వేసవి సెలవుల్లో విద్యార్థులకు పలు కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చే మంచి కార్యక్రమాన్ని గోవింద్ రెడ్డి తల పెట్టారన్నారు.

## నూతన కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.29,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా కలెక్టర్ హనుమంతు రావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఆయనతోపాటుభువనగిరిమున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి : సీఎం చంద్రబాబు



జనసముద్రం న్యూస్ ,అక్టోబర్ 29 ,అమరావతి.
ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు .అధిక ధరలకు మద్యం విక్రయించే వారికి మొదటిసారిగా 5 లక్షల రూపాయలు జరిమానా, రెండోసారి ఆ షాపు మద్యం లైసెన్స్ రద్దు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## జూలకంటి కుటుంబం కమ్మ సామాజిక వర్గానికి సన్నిహితులు : యాగంటి



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 29,
పల్నాడు జిల్లా, మాచర్ల.
కమ్మ సామాజిక వర్గానికి సన్నితుడు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఓ ప్రముఖ దినపత్రికలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కమ్మ సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారంటూ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రచురించటం బాధాకరమని యాగంటి అన్నారు. జూలకంటి కుటుంబం మొదటి నుంచి కమ్మ సామాజిక వర్గానికి సన్నిహితులని తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



అగలి మండల ప్రతినిధి ,జనసముద్రంన్యూస్, అక్టోబర్ 29, అగళి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అగళి మండలంలోని ఇరిగేపల్లి గ్రామానికి చెందిన దొక్కల కులస్తుడు విజయ్ (32) తాగేందుకు అలవాటు పడి మతిస్థిమితం లేక అక్కడక్కడ తిరుగుతూ ఉండేవాడు. రోజు రాత్రుల యందు తాగి భార్యతో గొడవపడేవాడని . ఈనెల 26వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. ఊరి పక్కన నిర్మానుష్య ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకొని మంగళవారం శవమై కనిపించినాడు .మృతుని అన్న రాజన్న ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి అగళి ఎస్సై వీరేష్,ఏ ఎస్ ఐ శ్రీరాములు తమ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని సంఘటన స్థలంలోనే డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్ఐ వీరేష్ దర్యాప్తు చేపట్టారు.

## బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు : ఎస్ ఐ సుధీర్ కుమార్



జనసముద్రంన్యూస్, దుర్గి,
అక్టోబర్29, పల్నాడు జిల్లా.
హైదరాబాద్ లో బాణసంచా దుకాణంలో అగ్ని ప్రమాదం చెలరేగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు చుట్టుపక్కల దుకాణాలు పూర్తిగా దగ్ధం అయిన సంఘటన తెలిసిందే.
ఈఘటన దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో బహిరంగ ప్రదేశాల్లో, నిత్యం జనం రద్దీగా సంచరించే ప్రదేశాల్లో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయవద్దని ఎస్సై సుదీర్ కుమార్ తెలిపారు.
ఈ నెల 31 న దీపావళి పండుగను పురస్కరించుకుని మండల పరిధి లోని గ్రామాల్లో దీపావళి బాణసంచా సామాగ్రి విక్రయించనున్న వ్యాపారులు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. వ్యాపారులు ప్రభుత్వ నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనధికార బాణసంచా విక్రయించినా, నిల్వ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే దుకాణాలు వద్ద ఏవిధమైన ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానంగా ఫైర్ సేఫ్టీ అందుబాటులో ఉంచుకోవాలని ఎస్సై సుదీర్ కుమార్ సూచించారు.

# రైతాంగానికి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి:బిళ్ళ కంటి సూర్యం

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) బయ్యారం మండల కార్యదర్శి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రైతులు పండించిన పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో షరతులు లేకుండా



రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని రైతులకు చెప్పి రాష్ట్రంలో సాగు చేస్తున్న అన్ని పంటలకు క్వింటాలకు 500 బోనస్ మరియు ఖరీఫ్ రబ్బీ సీజన్లో ఎకరాకు 15 వేల రైతు భరోసా కల్పిస్తానని ప్రధానంగా వాగ్దానం చేశారు అధికారంలోకి రాగానే రుణమాఫీకి అనేక అన్ని పంటలకు 500 బోనసివకుండా రైతులను మోసం చేయడానికి సిద్ధపడుతున్నారని అన్నారు

500 బోనస్ కేవలం సనధాన్యానికే అని కూని రాగాలు తీస్తూ ఎగనామం పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని దీనిపై మంత్రులు తలా ఒక మాట మాట్లాడుతూ రైతులను అయోమయంలో ఉంచుతున్నారని అన్నారు పాత రుణాలు కాక నూతన రుణాలు బ్యాంకులు మంజూరు చేయక రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేయాల్సిన స్థితిని కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఇది మోసమేనని అన్నారు ఇప్పటికైనా రైతాంగానికి ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు

ఎన్నికల ప్రణాళికలో 10 రకాల పంటలకు 500 బోనస్ వాగ్దానాన్ని బొందపెట్టి సన్నధాన్యానికే 500 బోనస్ ఇస్తామనడం ఎంతమటికి కరెక్ట్ అని అన్నారు రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు 15000 ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖరీఫ్ సీజన్లో ఇవ్వలేమని రబి కి మాత్రమే ఇస్తానని ప్రకటించడం రైతులను మోసం చేయడం కాదా అని అన్నారు

55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతులకు వ్యవసాయ కూలీలకు నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు

అక్టోబర్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వం సరైనది కాదన్నారు

గత అనుభవంలో కొనుగోలు కేంద్రాలు నిర్వహి చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి నిరాకరిస్తూ రైతులను బ్లాక్ మెయిల్ చేశారని కింటాకు 8 నుండి 9 కిలోల తరుగు డిమాండ్ చేసి రైతుల దగ్గర తీసుకున్నారని అన్నారు ఈ స్థితి ఈ సీజన్లో కొనసాగకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు మొక్కజొన్న ఎంఎస్పీ ధర కన్నా తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు

కొనుగోలు కేంద్రాల కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు

కేంద్ర ప్రభుత్వం స్వామినాథ కమిషన్ సిఫారసు కు అనుగుణంగా ఎమ్మెస్పీ చట్టాన్ని పార్లమెంట్లో చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర నాయకులు ఉమ్మ గాని సత్యం అఖిల భారత రైతు సంఘం నాయకులు గుర్రం పూర్ణ సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల నాయకులు జక్కుల యాకయ్య పూజల లచ్చయ్య జల్లి వెంకన్న ఎస్కే జానీ టి సురేష్ నారాయణరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో 11 నెలల బాలుడు మృతి.

## డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని బంధువుల నిరసన.

జనసముద్రం న్యూస్,29 అక్టోబర్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

జమ్మికుంట పట్టణంలోని వాత్సల్య. ప్రైవేట్ హాస్పిటల్లో మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన 11 నెలల బాలుడు అనారోగ్యంతో మృతి చెందాడు. బాలుడు మృతికి డాక్టర్ నిర్లక్ష్యమే కారణం అంటూ బాలుడి బంధువులు కుటుంబ సభ్యులు హాస్పిటల్ ముందు నిరసనకు దిగారు. బాలుడు తల్లిదండ్రులు పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన సూరం నరేష్ స్నేహ దంపతుల కుమారుడు అయాన్స్ (11) రెండు రోజుల క్రితం పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పటల్ కు వైద్యం కొరకు రావడం జరిగిందని బాలుడు తల్లిదండ్రులు తెలిపారు. ఒకరోజు ఓపి చూసిన డాక్టర్ మందులు వాడమని ఇంటికి పంపించినట్లు వారు తెలిపారు. తెల్లవారి అనగా సోమవారం రోజు ఉదయం బాబు పరిస్థితి మరింత విషమంగా



ఉండడంతో అదే హాస్పిటల్ కు తీసుకొని రాగా డాక్టర్ హాస్పిటల్ లో అడ్మిట్ కావాలని సూచించగా వారు ఆ ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అయినారు. మంగళవారం ఉదయం బాబు పరిస్థితి విషమంగా ఉందని హనుమకొండకు తీసుకొని వెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు హుటాహుటిన హన్మకొండలోని మరొక ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకువెళ్లాగా బాలుడు మృతి చెందాడని మా బాబు మృతికి జమ్మికుంట లోని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్



నిర్లక్ష్యమే కారణమని సరైన సమయంలో వైద్యం అందించక పోవడం వల్ల మా బాబు మృతి చెందారని కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు

# పంట రుణం కష్టాలు భూ సమస్యపై స్పందించని ధర్మారం మండల రెవెన్యూ అధికారులు

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 29
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన న్యాతరి రామయ్య తన భార్య పేరుమీదుగామల్లాపూర్గ్రామంలోసర్వే.నెం.245/1/1 లో 1.0600( ఎకరం ఆరు గుంటలు) ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమిని వారు సాగు చేసుకుంటున్నారని పట్టా పాసు పుస్తకం , భూమి యజమాన్య హక్కు పత్రం తన భార్య పేరునే ఉన్నాయని ప్రస్తుతం ధర్మారం మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనే బ్యాంకులో వారి భార్య పేరును కొత్త(పంట రుణం) క్రాప్ లోన్ కు దరఖాస్తు చేసుకోగా వారి భూమి ఎకరం ఆరుగంటల భూమికి బదులు బ్యాంకు వారి వెబ్సైట్లో 8 గుంటలు మాత్రమే చూపిస్తుందని ఆ కారణంగా తనకు లోన్ రాదని బ్యాంకు సిబ్బంది , మేనేజర్ చెప్తున్నారని ఈ విషయంపై వారు మండలం తాహసిల్దార్ కి తేదీ: 24 సెప్టెంబర్




2024 రోజున ఫిర్యాదు చేసి మా భూ సమస్యను పరిష్కరించమని కోరారు. కానీ వారు ఇచ్చిన ఫిర్యాదు పై 34 రోజులు గడిచిన ఎలాంటి విచారణ ఎమ్మార్వో ఎండి అరిఫుద్దీన్ , ఆర్ఐఓ వరలక్ష్మి చేయలేదని ఈ ఇద్దరు అధికారులు కారణంగా తాను కొత్త క్రాప్ లోన్ పొందలేక పోవుచున్నానని తేదీ: 28 అక్టోబర్ 2024 సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో తన గోడును కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి ఫిర్యాదు దరఖాస్తు రూపంలో చెప్పుకున్నారు. ఈ సందర్భంగా న్యాతరి రామయ్య మాట్లాడుతూ ధర్మారం మండల తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ నెల రోజుల నుంచి తిరుగుతున్న తన భూ సమస్యకు పరిష్కారం చూపించడం లేదని ధర్మారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులపై నెలలు గడుస్తున్నా భూ సమస్యలకు పరిష్కారం చూపించడం లేదని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ , పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య నిరంతరం జిల్లాలోని తాహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమాల్లోనే కాకుండా జిల్లాలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్న క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్న ధర్మారం మండలంలో మాత్రం భూ సమస్యల పై ఎమ్మార్వో , ఆర్ఐవోలు స్పందించడం లేదని తన ఆవేదనను వ్యక్తం చేశారు.


# కంగ్టి లో ధన్వంతరి జయంతి వేడుకలు (ఆయుర్వేద డే )

## ఉచిత ఆయుర్వేద శిబిరం - అవగాహన సదస్సుపాల్గొన్న డా.నారాయణ రావ్

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 : సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం నాడు ప్రభుత్వ ఆయుష్ అరోగ్య మందిర్ కంగ్టి శాఖ అధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహించారు అవసరమైన మందులు అందించారు ఈ కార్యక్రమంలో డా.నారాయణరావు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆయుర్వేదం జీవన విధానం పై అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా సహజ ఆహారం ,యోగ ,పరిసరాలలో పెరిగే ఔషద మొక్కల పెంపకం గురించి




విద్యార్థులకు వివరించడం జరిగింది.విద్యార్థులతో కలిసి పాఠశాల అవరణలో మొక్కలు నాటారు యోగ మన నిత్య జీవితంలో ఒక భాగం చేసుకుంటే ఎలాంటి అరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు.ప్రతి విద్యార్థి కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించే భాధ్యత తీసుకోవాలని




మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.నారాయణరావు ఫార్మసిస్ట్ కవిత ,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయ్, నారయణ,బల్ భీం,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి




కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఏఐటిసి జిల్లా నాయకులు చిరంజీవి ఓ ప్రకటన తెలిపారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి కార్మికులకు చాలీచాలని వేతనాలతో కనీస జీవోలు కూడా అమలు చేసే పరిస్థితిలో కాంట్రాక్టర్లు అధికారులు లేరు ముఖ్యంగా వారికి ఇవ్వాలని ఈఎస్ఐపిఎస్ సౌకర్యాలు కల్పించాలని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ ఉన్నా కనీసం దానిపట్ల అధికారుల వెంటనే నిర్లక్ష్యంగా ఉన్న జీవలను వెంటనే వాళ్ళ అన్న అధికారులు వారికి సంబంధించిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఒక్కొక్కరి కార్మికుడు దగ్గర రెండు నుంచి మూడు నెలల వేతనాలు పెండింగ్ ఉందా అన్నారు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు

# నూతన వదువరులను ఆశీర్వదించిన కుందూరు వీరకోటిరెడ్డి



దామరచర్ల మండలం.
అక్టోబర్ 29.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలోని కానసాని లక్ష్మయ్య యాదవ్ కుమారుడు కానసాని పవన్,అపర్ణ నూతన వదువరులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి వధువరులను ఆశీర్వదించారు.వారి వెంట మాజీ సర్పంచ్ గూగులోతువీరబాబు,మాజీఉపసర్పంచ్కానసాని సోమయ్య,విజయ్,యువజన నాయకులు రఫీ భాయ్,ఓబిరెడ్డి,నరేష్ తదితరులు వున్నారు.

# జన్నారం పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులు జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి కార్యాలయ సూపరింటెంట్ కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ తాము ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# వెంకిర్యాల ఈదుల చెరువులో చేప పిల్లలు వేసిన అధికారులు,నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.29,
భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని ఈదుల చెరువులో చేపపిల్లలు వేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి,పంచాయతీ స్పెషల్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శి సత్తిరెడ్డి,మాజీ సర్పంచ్ అరిగే సుదర్శన్,ఏఈఓ,మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# జై భీం ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా వెల్వర్తి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా
అక్టోబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు.సొసైటీ జిల్లా గౌరవ అధ్యక్షులుగా కర్తాల శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులుగా వెల్వర్తి శ్రీనివాస్.ఈ కమిటీని సీనియర్ నాయకులు జలీల్ మరియు కొమ్ము జగదీష్బాబుఆధ్వర్యంలోనూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గూడ నర్సింగరావు,ఎస్ కె.నిజాం,కర్కాల నరేష్,యాట మధు,పోకలదశరథ,యండి.మజీదు,యండి.సిద్ధిక్,పాశం రాజు,ఎస్ కె.జాంగిర్,మరి వినయ్,మాటూరి నాగరాజ్, బండారిసుమన్,బాసానినవీన్,పొట్టనరేష్,జె.మధు,కే.నాగే



ష్,అనిల్,దర్గారమేష్,యండి.మోసిన్,బక్కని ఉప్పలయ్య, బి.రాములు,నరసింహ,మంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన నెమరగోముల గ్రామ రైతులు



యాదాద్రి భువనగిరి జిల్లా
అక్టోబర్.29,నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ సర్వేనెంబర్ లు 3,4,5,6,8,9,10,11,12,13,14 రైతుల పట్టా భూములలో బొప్పని చెరువు శికంగా సర్వే చేస్తున్న అధికారుల చర్యలు నిలుపుదల కొరకు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన నెమరగోముల గ్రామ రైతులు.ఈ సర్వే నెంబర్లలో అనాదిగా తాము పట్టా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని,గతంలో ప్రభుత్వం మిషన్ కాకతీయ పనులకు సర్వే చేస్తున్నప్పుడు గ్రామపంచాయతీ పాలకవర్గం కూడా ఇది చెరువు శిఖరం లేదని తేదీ 4/8/2016న తీర్మానం చేసి అధికారులకు అందజేయడం జరిగిందని,రైతులందరం అడ్డుకొనగా ప్రభుత్వ అధికారులు సర్వే నిలుపుదల చేసినారు.రైతులందరం యధావిధిగా వ్యవసాయం చేసుకుంటున్నామని,ఇట్టి విషయంలో బొప్పాయి చెరువులోని పైన పేర్కొన్న సర్వే నెంబర్లలో భూములు రైతుల పట్టా భూములు కలవని ప్రభుత్వ భూమి లేదని 2017 సంవత్సరంలోనే అధికారులు ధ్రువీకరించారని రైతులు పేర్కొన్నారు.

గతంలో వ్యవసాయదారులు ఇక్కడ వంపు ప్రాంతం ఉండగా నీరు నిలుస్తున్నందున అవతలి పొలాలకు పోవుటకు మట్టికట్ట పోసినారని దానినే చెరువు కట్ట అని తలంచి అధికారులు సర్వేకు ప్రయత్నిస్తున్నారు.నిజానికి అక్కడ ప్రభుత్వ భూమి లేదని,వేరే సర్వే నెంబర్లు అనగా 180,181లో ప్రభుత్వ భూమి కలదని,అందులో స్మశాన వాటిక ఉందని,కావున భూమి సర్వే నిలుపుదల చేసి తమకు న్యాయం చేయాలని రైతులు కలెక్టర్ ని వినతి పత్రంలో కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి,రైతులు పొగాకునత్తయ్య,లక్ష్మయ్య,చంద్రయ్య,పొగాకు వెంకటేష్,కృష్ణ,తెల్జూరి లక్ష్మయ్య,గడ్డం రమేష్,గడ్డం పద్మ,గడ్డం సురేష్,కొల మల్లేష్,ఉదారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి:-జిల్లా కలెక్టర్ హనుమంతు రావు





యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ అక్టోబర్.29,

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ లోని అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం మినీ మీటింగ్ హాల్లో నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన అధికారులు అందరు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నిలపాలని అన్నారు.జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలని అన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడపడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.వివిధ విభాగాల జిల్లా అధికారులతో డిపార్ట్మెంట్ వారిగా సమీక్షించారు.అందరు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకుకృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు అందేలా కృషి చేస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్వీరారెడ్డి,అన్నిశాఖలజిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన గోలి నరేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
అక్టోబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు షేక్ పాషా సాహెబ్ ( తాయ ) కుమార్తె,వివాహ వేడుక బీబీనగర్ పట్టణ కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎండి. దస్తగిరి,షేక్ పాషా,గొలనుకొండ కృష్ణ,గొలనుకొండ రాజు,గోలి భారత్ చంద్ర రెడ్డి,పెరబోయిన శేఖర్ యాదవ్,ప్రశాంత్ రెడ్డి,గొలనుకొండ కిరణ్,దేవరప్పల రాజశేఖర్,కుశంగళ భాస్కర్,అస్లాం భాషిత్,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలి. మండల టిడిపి నాయకులు రూపావత్ మున్నా..



దామరచర్ల మండలం.అక్టోబర్ 29.(జనసముద్రం న్యూస్):

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలైందని మండల టిడిపి నాయకులు రూపావత్ మున్నా అన్నారు,పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకుని అనంతరం వారు మాట్లాడుతూ 2024-26 తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని పార్టీ సభ్యత్వం కోసం మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఆన్ లైన్ లో పార్టీ వెబ్ సైట్ లింకుల ద్వారా 100 రూపాయలు చెల్లించి జీవితకాలం సభ్యత్వం తీసుకోవచ్చని అలాగే కొత్త సభ్యత్వాలు మరియు పాత సభ్యత్వాలను తిరిగి రెన్యువల్ చేసుకోవచ్చని అన్నారు,సభ్యత్వం తీసుకోవడం ద్వారా పార్టీ సంక్షేమ విభాగం తరపున కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం అలాగే కార్యకర్తల కుటుంబాలలోని విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం కార్యకర్తల లేదా వారి కుటుంబ సభ్యుల ఉపాధికి సహకారం పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగాలు,కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులకు అనారోగ్యం పాలైతే చికిత్సకు ఆర్థిక సహాయం పార్టీ అందజేస్తుందని కార్యకర్తలు సభ్యత్వం నమోదు చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికికృషి చేయాలని అన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేష్ కు ఘన సన్మానం



జనసముద్రం న్యూస్ అక్టోబర్.29,

యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేష్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ శాలువాతో కొడారి ని సన్మానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా, సామాజిక ఉద్యమ నాయకులుగా కొడారివెంకటేష్చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు రావడం యాదాద్రి భువనగిరి జిల్లా కే గర్వకారణమని అన్నారు. కొడారి వెంకటేష్ ప్రజాస్వామ్య పద్ధతిలో అన్యాయాన్ని ఎదురిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని కలిగిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాడని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు, రివార్డులు రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ కొడారి వెంకటేష్ కు సంపూర్ణ సహకారం అందిస్తాయని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ నాయకులు రాసాల సాయికుమార్, మహేష్, సంతోష్ , శ్రీకాంత్, సంపత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆటల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం : సీఐ వెంకటేశ్వర్లు.




జనసముద్రం న్యూస్,పినపాక,అక్టోబర్29.

గిరిజన యువత క్రీడలపై మక్కువ చూపాలని ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని సుందరయ్య నగర్, ఎర్రగుంట ఆదివాసి యువకులకు వాలీబాల్ కిట్ ను ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్ కుమార్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ యువత ప్రక్కదోవ పట్టకుండా ఆటలపై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ఆటలు ఆడటం వలన శరీర దృఢత్వం, మానసిక ఉత్సాహం కలుగుతుందని, ముఖ్యంగా యువత దురలవాట్లకు బానిస కాకుండా అసాంఘిక శక్తుల వైపు తమ దృష్టిని మరల్చకుండా ఉండటం మూలాన తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోకుండా ఉంటారని, విద్యారంగం, క్రీడారంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకుని తమ కుటుంబానికి, గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు . ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆదివాసీ యువత పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసమే నా జీవితం అంకితం దైద వెంకన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29

మహబూబాబాద్పట్టణపరిధిలో 32 సంవత్సరాలుగా వివిధ రంగాలలో సేవలందిస్తూ.గత 16 సంవత్సరాలు పూర్తి స్థాయిలో మొక్కలు నటుతూ. నాటిన మొక్కలకు నీరు పోస్తూ బ్రతికిస్తున్నాను. ఇప్పటి వరకు 16 లక్షల మొక్కలు నాటను.దీనికే అంకితమైన నాకు ఏదైనా లోనుగాని.నాకు పించిని.నా పిల్లలకి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించుట గురించి....

పై విషయము తమరితో మనవి చేయునది ఏమనగా నేను దైద వెంకన్న తండ్రి పేరు రామచంద్రయ్య లేట్.ఇందిరానగర్ 24 వార్డులో మహబూబాబాద్ లో నివశించుతున్నాను. నేను ప్రజాహృదయం స్వచ్ఛంధ సేవా సంస్థను స్థాపించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతల సహకారంతో నావంతు కృషి చేశాను.మూడ నమ్మకాల నిర్మూలనకై. భూగర్భ జలాలను రక్షించుకోవడం కోసం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని.ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ప్రచారం చేస్తూ.ప్రజలను.విద్యార్థులను చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహించాను.2015 తెలంగాణ జీవవైవిధ్య కమిటి సభ్యుడిగా ఎన్నిక. ఇప్పటికీ కొనసాగుతున్న.అలాగే 2015 తెలంగాణా రాష్ట్ర జీవవైవిధ్య మండలి వారు ప్రభుత్వ ఖర్చులతో నన్ను కేరళ టూర్ కి పంపించారు అక్కడ కొన్ని మొక్కల గురించి తెలుసుకున్నాను.తిరిగి 2023లో తెలంగాణ జీవవైవిధ్య మండలి వారు అరుకు పంపించారు అక్కడ ఎన్నో ఆయుర్వేద ఔషధ మొక్కల గురించి తెలుసుకున్నాను. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం గత 16 సంవత్సరాలుగా హరిత హర కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారులను.విద్యార్థులను ప్రజలను భాగస్వాములను చేసి మంత్రులు. ఎంపీ. ఎంఎల్ఏ.8 మంది కలెక్టర్లు.ఇద్దరు ఎస్పీ లు డి.ఎస్.పి లు.అలాగే సిరిసిల్ల కలెక్టర్ కృష్ణ భాస్కర్ సార్ మరియు పద్మశ్రీ వనజీవీ రామయ్య గార్లతో కలసి మొక్కలు నాటను కలెక్టర్ కృష్ణ భాస్కర్ నన్ను సన్మానించారు.180 రోజులు ఒక దీక్ష తీసుకొన మొక్కలు నాటను దీని సందర్భంగా పద్మశ్రీ వనజీవీ రామయ్య ని మహబూబాబాద్ కు తీసుకొచ్చి వారితో మొక్కలు నాటించను.అలాగే వారితో కలిసి చాలా జిల్లాలు తిరిగాను."ఫోను కొట్టు మొక్కలు పట్టు". "రాఖీ కట్టు మొక్కలు పట్టు". బుట్టలో మొక్కలు పెట్టుకొని మొక్కలోయమ్మ మొక్కలు అనుకుంటూ ప్రచారం చేస్తూ.ఉదయాన్నే డప్పు చటింపులతో ప్రచారం చేశాను.దాతల సహకారంతో ఒక వాహనాన్ని పెట్టీ ఉదయం 6 గంటలకే నర్సరీలకు వెళ్లి మొక్కలు నేనే ఎక్కించుకొని నేనే దించుకొని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశాను.మహబూబాబాద్ జిల్లా నే కాకుండా ఖమ్మం.నల్గొండ. సూర్యాపేట. వరంగల్.పెద్దపల్లి జిల్లాలో కూడా మొక్కలు నాటను.ఇప్పటి వరకు 16 లక్షలకు పైగా మొక్కలు నాటను.ఒకే రోజు లక్ష మొక్కలు నాటను.ఇప్పుడు నేను నాటిన మొక్కలు వృక్షాలు అయినాయి.నా కార్యక్రమాలను గుర్తించిన అప్పటి కలెక్టర్ శివలింగయ్య.డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ గార్ల కృషితో ఆగష్టు 15.2018లో మంత్రి అజ్మీరా చందూలాల్. ఇద్దరు కలెక్టర్లు. ఎస్పీ చేతుల మీదగా హరిత మిత్ర అవార్డు తో పాటు.లక్ష రూపాయల రివార్డ్ బహుమతిగా ఇచ్చారు. ఈ డబ్బులు కూడా మొక్కల కోసమే ఖర్చు పెట్టాను. నేను ఇప్పటి వరకు పొందిన అవార్డులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అవార్డులు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర బోయోడైవర్శిటీ 6 అవార్డులు ఇచ్చారు.డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి2సార్లు సన్మానించారు. గవర్నర్ రంగరాజన్. అటవీ శాఖ మంత్రి జోగు రామన్న చేతుల మీదగా తెలంగాణా రాష్ట్ర జీవవైవిధ్య కమిటీ సభ్యుడిగా బెస్ట్ అవార్డు అందుకున్నాను.స్పీకర్. మధుసూదనచారి చేతుల మీదగా ఉత్తమ అవార్డు ఇచ్చారు. మహబూబాబాద్ మున్సిపల్ జీవ వైవిద్య కమిటి సభ్యుడిగా మరియు మున్సిపల్ పర్యావరణ ప్రచార కార్యకర్తగా 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నను. డిల్లి బృందం వారు మహబూబాబాద్ కు వచ్చిపుడు నాసేవలను గుర్తించి మున్సిపల్ బ్రాండ్ అంబాసిడర్ సర్టిఫికెట్ ఇచ్చారు.నేను ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని రాబోయే భావితరాల కోసం నా జీవితం అంకితంచేసి కృషి చేస్తున్నాను. ఒక 5 సంవత్సరాలు దాతల సహకారంతో గడిచింది.నాకు ఇద్దరు ఆడపిల్లలు.ఒక అబ్బాయి. ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా నా ముగ్గురి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నను.తమరు మంచి మనసుతో నా కార్యక్రమాల ఫైల్ ను పరిశీలించి నేను నా కుటుంబం బ్రతుకుటకు నాకు ఏదైనా లోనూ ఇప్పించి.నాకు పించిని ఇచ్చి నన్ను అదుకునట్లు అయితే నా తుది శ్వాస ఉన్నంత వరకు రాబోయే భావితరాల కోసం మొక్కలు. నాటుతూ పర్యావరణాన్ని రక్షిస్తానని తెలిపారు.

# మూల మలుపుల కాడ వాహనాలు అడ్డంగా పెట్టడం వలన ప్రమాదాలకు జరుగుతున్నాయి వాహనాలను నిలపకుండా వాహన యజ మాన్యం చూడాలి





ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 29,
(జనసముద్రం న్యూస్) జన్నారం:

జన్నారం పోనకల్ గ్రామపంచాయతీ రోడ్ ఎదురుగా ముందు ప్రైవేటు వాహనాలు ఢీ కొనకుండా ఆ వాహన యజమాన్యం చూడాలి. మూల మలుపుల ముందు వాహనాలు నిలిపి ఉంచడానికి వాహన యజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన ఇటీవల వాహనాలకు వాహనాలు ఢీకొంటున్నాయి. ఈ మూల మలుపుల ముందు వాహనాలను నిలిపి ఉంచడానికి ఒక సెక్యూరిటీ గార్డెన్ నియమించినట్లయితే వాహనాలు ఢీకొనడం జరగదు. రహదారి నుండి వెళ్లాలంటే నడకదారి వారికి వాహనాలు అడ్డంగా ఉంచడం జరుగుతుంది. అలా వాహనాలను ఉండకుండా ఆ వాహన యజ మాన్యం ఒక చోటును నియమించి వాహనాలను వరుస క్రమంలో నిలిపించి నట్లయితే ఆ దారి కు వచ్చే వాహనం మరొక వాహనం ఢీ కొనకుండా ఉండడంజరుగుతుందని జన్నారం మండల వాసులు అనుకుంటున్నారు. జన్నారం బస్టాండ్ ఎదురుగా పోనకల్ గ్రామపంచాయతీ దారికి ముందు ఖాళీ స్థలంలో నిలిచి ఉండడానికి రహదారి నుండి రెండు వైపులా వచ్చే ప్రైవేట్ వాహనాలకు ముందు ఒక సెక్యూరిటీ గార్డ్ ను నియమించి, ఆ వాహనాలు వరుస క్రమంలో ఉండడం వలన వాహనాల ప్రమాదాలకు గురి కాకుండా ఉంటాయి. రహదారి పక్కనే ముందు ప్రైవేటు వాహనాలు వచ్చిపోయే వాటికిదారిచెప్పడానికిసెక్యూరిటీగార్డునినియమించడం జరుగుతలేదు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ రోడ్ బస్టాండ్ ఎదురుగా ఉడిపి హోటల్ ముందు వాహనాల నిలిచి ఉండి వాహనాలు రాకపోకలకు దారి చెప్పడానికి ఆ వాహన యజమాన్యం ఇప్పటికైనాస్పందించివారిమీడియంవాహనాలనుతగు చోట్లలో నియమించుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని జన్నారం పోనకల్ పట్టణవాసులు కోరుతున్నారు

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి రాష్ట్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి





జనసముద్రం న్యూస్ అక్టోబర్.29,

బోధన్ విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారంబోధన్ పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలో ఉపాధ్యాయ, అధ్యాపకులతో పాటు, బార్ అసోసియేషన్ప్రతినిధులతోసమావేశంనిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగాపోరాటం చేస్తానన్నారు.

శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలువిడుదలకాకఇబ్బందులుఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలనుచెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ..317 G.Oతో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు..ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు..అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు..నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని, దీని ద్వారా 3వేల గంటలనిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు.దీనినినిరుద్యోగులుఉపయోగించుకునిరాబోవుఉద్యోగపరీక్షలలోవిజయంసాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని, ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేకయాప్ద్వారాఉచితంగాకోచింగ్అందిస్తున్నామని,నిరుద్యోగులుదీనినిసద్వినియోగంచేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజమా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు. మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

# బడ్జెట్ వేస్తేనే భవిత..!

పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఎలా ప్రవేశపెట్టాలన్న కోణంలో ఆర్థికశాఖ అధికారులు తలమునకలవుతున్నారు. ఖర్చులు భారీగా కళ్లముందు కనిపిస్తురడడం, అందుకు తగ్గ ఆదాయం కనిపించకపోవడంతో ఏమి చేయాలన్నది అర్థం కాని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఆర్థికశాఖ అధికారులంతా కలిసి భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం చేసేలా కసరత్తు ప్రారంభించారు. శాఖల వారీ సరికొత్త ప్రతిపాదనలు స్వీకరించే ప్రక్రియను కూడా ప్రారంభించారు. ఇప్పటికే రెండు దఫాలుగా ఓటాన్ అకౌంట్ ద్వారా నిధుల వ్యయానికి అనుమతులు తీసుకోగా, నవంబరులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. స్వల్ప మార్పులతోనే ఈ బడ్జెట్ ఉంటుందని ముందుగా ఊహించగా, పెరుగుతున్న ఖర్చులకు, వస్తున్న ఆదాయానికి మధ్య పొంతన కనిపించకపోవడంతో నవంబరులో ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమూలంగా మార్పులు చేయాలని నిర్ణయించారు. దీనికోసం ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచి చూపించాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తుది బడ్జెట్ కోసం రాష్ట్ర ఆర్థికశాఖ కసరత్తును ముమ్మరం చేసింది. అన్ని శాఖల అధికారులకు సర్క్యులర్లు జారీ చేసి వివరాలు కోరింది. తొలి రెండు విడతల ఓటాన్ అకౌంట్ల వివరాలను అన్ని శాఖలకూ పంపడం ద్వారా వాటికి సవరించేందుకు తీసుకోవాల్సిన ప్రతిపాదనలపై వివరాలు కోరింది. ఇప్పటికే కొన్ని శాఖల నుంచి అదనపు నిధుల వివరాలు వచ్చినట్లు తెలిసింది. వీటికి క్రోఢకీరించి తుది బడ్జెట్ కూర్పు రూ.3.10 లక్షల కోట్ల నుంచి రూ.3.20 లక్షల కోట్ల వరకు ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయని సీనియర్ ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి తొలుత ఫిబ్రవరిలో రూ.2.86 లక్షల కోట్లకు బడ్జెట్ ప్రవేశపెట్టారు. అందులో తొలి నాలుగు నెలలకు రూ.1.09 లక్షల కోట్ల వ్యయానికి శాసనసభలో అనుమతి తీసుకున్నారు. ఈ గడువు జులై 31తో పూర్తికావడంతో జులై నెలాఖరులో మరోసారి ఓటాన్ అకౌంట్ కోసం ఆర్డినెన్స్ ద్వారా నాలుగు నెలలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి రూ.1.30 లక్షల కోట్ల వరకు అనుమతి తీసుకోవడం గమనార్హం. అంటే రెండు విడతల ఓటాన్ అకౌంట్ల ద్వారా ఎనిమిది నెలలకు రూ.2.39 లక్షల కోట్లకు అనుమతి తీసుకున్నారు. అయితే మొత్తం బడ్జెట్‌లో తొలి ఎనిమిది నెలలకు అనుమతిగా తీసుకున్న మొత్తం పోగా ఇంకా రూ.61 వేల కోట్ల వరకు మాత్రమే మిగలడంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే మొత్తం బడ్జెట్ కూర్పును సమూలంగా మార్పు చేయాలని నిర్ణయించారు.




**ఆదాయాన్ని ఎలా పెంచాలి**

గత ఫిబ్రవరి బడ్జెట్‌కు నవంబరులో ప్రవేశపెట్టే బడ్జెట్‌కు మధ్య దాదాపు రూ.30 వేల కోట్ల నుంచి రూ.35 వేల కోట్ల వరకు తేడా ఉండనుంది. ఈ అదనపు మొత్తాన్ని ఎలా సమీకరించాలన్న దానిపైనే అధికారులు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా వాణిజ్య, మద్యం శాఖల ద్వారా వచ్చే ఆదాయాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు. సంపద సృష్టి అన్నది ఇప్పట్లో అందుబాటులోకి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఉన్న వనరులనే పెంచుకోవాల్సి ఉంటుంది. అందుకే సెస్‌ల విధానాన్ని, వివిధ సేవా రుసుములను సవరించడం, పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను ముక్కుపిండి వసూలు చేయడంపైనే ఎక్కువగా దృష్టి సారించాల్సి ఉంటుందని ఒక అధికారి పేర్కొన్నారు.






## తగ్గిన పెట్టుబడుల వ్యయం

రాష్ట్రాల ఆర్థిక వృద్ధికి ప్రాణం పోసే మూలధన వ్యయంపై పార్లమెంట్ ఎన్నికలు తీవ్ర ప్రభావం చూపించాయి. 2024–25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని గణనీయంగా తగ్గించాయి. గత తొలి త్రైమాసికంతో పోలిస్తే ఏపీ 88.7 శాతం, తెలంగాణ 40.4 శాతం పెట్టుబడి వ్యయాన్ని కుదించాయి. పెద్దమొత్తంలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) కలిగిన 15 రాష్ట్రాలకుగాను 10 రాష్ట్రాలు తొలి త్రైమాసికంలో పెట్టుబడుల ఖర్చులకు పెద్దమొత్తంలో కోతలు పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల కారణంగా పెట్టుబడుల వ్యయాన్ని ఆయా రాష్ట్రాలు భారీగా తగ్గించినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన డాటా విశ్లేషణలో వెల్లడైంది.

**తెలుగు రాష్ట్రాల్లో తగ్గిన పెట్టుబడి వ్యయం**

ఆంధ్రప్రదేశ్‌లో 2023 జూన్ నాటికి పెట్టుబడుల ఖర్చు రూ.12,495 కోట్ల నుంచి 2024 జూన్ నాటికి రూ.1,417 కోట్లకు.. అంటే 88 శాతం తగ్గింది. తెలంగాణలో 2023 జూన్ నాటికి రూ.9,817 కోట్ల నుంచి 2024 జూన్ నాటికి రూ. 5,854 కోట్లకు.. అంటే 40 శాతం తగ్గుదల నమోదైంది. గుజరాత్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో కూడా పెట్టుబడుల ఖర్చులో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2024 మొదటి త్రైమాసికం నాటికి రాష్ట్రాల పెట్టుబడుల ఖర్చు బడ్జెట్ నిష్పత్తి.. 5 శాతం నుంచి 20 శాతం మధ్యనే ఉన్నది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు బడ్జెట్‌లో కేటాయించిన నిష్పత్తుల కంటే పెట్టుబడుల ఖర్చులో తకువ శాతం నమోదు చేశాయి. మొదటి త్రైమాసికంలో 27 రాష్ట్రాల మొత్తం మూలధన వ్యయం గత సంవత్సరం కంటే గణనీయంగా తగ్గింది. జూలై నెలలో మాత్రం 6.8 శాతం పెరుగుదల నమోదైంది. 2019 ఎన్నికల సమయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో రాష్ట్రాల మూలధన వ్యయం 6.5 శాతం తగ్గింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తన మూలధన వ్యయంలో 35 శాతం కోత విధించింది.

**ఇది రాష్ట్రాల అభివృద్ధికి ఆటంకమే**

రాష్ట్రాల్లో పెట్టుబడుల వ్యయం తగ్గుదలకు ప్రధాన కారణం సార్వత్రిక ఎన్నికలు అని ఆర్థిక నిపుణుడు సుజన్ హాజ్రా అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితి రాష్ట్రాల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి ధోరణి కనిపించిందని తెలిపారు. రాష్ట్రాల మూలధన వ్యయంలో తగ్గుదల రాష్ట్రాల అభివృద్ధిని పెద్ద ఎత్తున దెబ్బతీస్తుందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు సృష్టి, ఆర్థిక వృద్ధి వంటి అంశాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

## భారీ డిస్కౌంట్ ధరకే శాంసంగ్ గెలాక్సీ ఎస్24..

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ తన గెలాక్సీ ఎస్24 ఫోన్‌పై భారీ డిస్కౌంట్ అందుబాటులో ఉంది. ఫెస్టివల్ సీజన్ సందర్భంగా ప్రమోషనల్ ప్రైస్ కింద ధర తగ్గిస్తున్నట్లు శుక్రవారం తెలిపింది. కంపెనీ వెబ్ సైట్, ఆఫ్ లైన్ రిటైల్ స్టోర్లలో రూ.60 వేల లోపు ధరకే శాంసంగ్ గెలాక్సీ ఎస్ సిరీస్ ఫోన్లు సొంతం చేసుకోవచ్చు. ఫెస్టివల్ సీజన్ సందర్భంగా అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ లో ఈ డిస్కౌంట్ అందిస్తోంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఫోన్ రూ.59,999లకే లభిస్తుంది. బ్యాంక్ ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్ ఆఫర్ రూ.12,000తోపాటు అప్ గ్రేడ్ బోనస్ రూ.3000తో ధర తగ్గుతుంది. వాస్తవంగా గత జనవరిలో ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.74,999లకు లభిస్తుంది. ఆఫర్‌లో భాగంగా శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 ఫోన్ కొనుగోలు చేసే వారికి ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్ కింద రూ.40 వేల వరకూ రాయితీ అందిస్తోంది శాంసంగ్. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఫోన్ ప్రస్తుతం అమెజాన్ లిస్టింగ్ లో రూ.57,490 పలుకుతోంది. ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద రూ.24,250లకే సొంతం చేసుకోవచ్చు. ఈ నెల 27 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ప్రారంభం అవుతున్నది. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఫోన్ 6.2 అంగుళాల ఫుల్ హెచ్డీ+ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో లభిస్తుంది. ఎక్స్ నోస్ 2400 ప్రాసెసర్ తో పని చేస్తుంది. 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ వరకూ లభిస్తుంది. ఆండ్రాయిడ్ 14 విత్ యూఐ 6.1.1 వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఫోన్ 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 12 –మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ సెన్సర్ కెమెరా, 10–మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 12–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.

## ధరలు పెరుగుతున్నా..

దేశ రాజధాని ఢిల్లీ–ఎన్సీఆర్ సహా దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల పరిధిలో ఇండ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో దేశవ్యాప్తంగా సగటున 12 శాతం ధరలు వృద్ధి చెందాయి. ఢిల్లీ–ఎన్సీఆర్ పరిధిలో గరిష్టంగా 30 శాతం ఇండ్ల ధరలు పెరిగాయని క్రెడాయ్, రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ కొల్లియర్స్, డెటా అనలిటిక్స్ సంస్థ లియాసెస్ ఫోరాస్ సంయుక్త నివేదిక తెలిపింది. ప్రతి ఒక్కరూ సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండటంతో రియల్ ఎస్టేట్ రంగం పాజిటివ్ గా ఉందని క్రెడాయి అధ్యక్షుడు బొమన్ ఇరానీ తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలో ఎస్ఎఫ్టీ ధర ఏడు శాతం వృద్ధితో రూ.10,530 నుంచి రూ.11,290లకు చేరుకుంది. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో 13 శాతం ధరలు పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.6505 పలికితే ఈ ఏడాది తొలి త్రైమాసికంలో రూ.7,355లకు పెరిగింది. ఢిల్లీ తర్వాతీ స్థానంలో కర్ణాటక రాజధాని బెంగళూరు నిలిచింది. బెంగళూరులో ఇండ్ల ధరలు 28 శాతం పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.8688 ఉంటే 2024–25లో రూ.11,161లకు చేరాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆరు శాతం ధరలు పెరిగాయి. గతేడాది రూ.7315 పలికిన ఒక ఎస్ఎఫ్టీ.. ఈ ఏడాది రూ.7,745లకు చేరుకున్నది. ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్) పరిధిలోనూ ఆరు శాతం ధరలు పెరిగాయి. ఎంఎంఆర్ పరిధిలో ఒక ఎస్ఎఫ్టీ ధర రూ.19,111 నుంచి రూ.20,275లకు చేరుకున్నది. పుణెలో ఒక ఎస్ఎఫ్టీ ధర 13 శాతం వృద్ధి చెందింది. గతేడాది రూ.8,540 పలికితే ఈ ఏడాది రూ.9,656లకు దూసుకెళ్లింది.

## సమయానికి వైద్యం అందక బాలుడు మృతి...!

(జనసముద్రం న్యూస్ కరీంనగర్)

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన నరేష్ –నేహా దంపతుల 11 నెలల బాబు రియాన్స్ కు తీవ్రంగా జ్వరం రాగా సోమవారం రోజున జమ్మికుంట పట్టణంలోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం బాబు తల్లిదండ్రులు హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లే క్రమంలో రియాన్స్ కు తీవ్ర జ్వరంతోపాటు ఫీట్స్ రావడంతో మార్గమధ్యంలోనే మరణించాడు, తీవ్ర కలత చెందిన బాలుని తల్లిదండ్రులు చేసేదేమీ లేక తిరుగు ప్రయాణం ఇంటికి వెళ్లి మంగళవారం ఉదయం మొదట చికిత్స జరిపిన జమ్మికుంట లోని ప్రైవేటు హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తమ బాబు మరణించాడు అనే అభియోగంతో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు విచారణ జరిపిన జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి మాట్లాడుతూ ఇందులో ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం ఏమి లేదని బాబుకు అతి జ్వరంతోపాటు ఫీట్స్ రావడం వలన సాధారణంగా మరణం సంభవించిందని తల్లిదండ్రులు నిర్ధారించుకొని కేసును వాపస్ తీసుకున్నారని పట్టణ సీఐ వరగంటి రవి, తెలిపారు...

## నూతన కలెక్టర్ ను సన్మానించిన ఐనాల చైతన్య మహేందర్రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)

జనసముద్రం న్యూస్ ఆలేరు:– యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావుకి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్,తిరుమలాపూర్ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్,భువనగిరి నవభారత్ యూత్ ప్రెసిడెంట్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ డ్రోన్ సేవలో పాల్గొన్న గూడూరు నారాయణరెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.29,

భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్

బీబీనగర్ ఎయిమ్స్ నుండి డ్రోన్ ద్వారా వైద్య సేవలు ప్రారంభోత్సవానికి మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి హాజరయ్యారు.ఎయిమ్స్ నుండి కొండమడుగు పిహెచ్సికి మెడిసిన్ తీసుకెళ్లిన మొదటి డ్రోన్,ఎయిమ్స్ నుండి భువనగిరి ఆసుపత్రికి టీబీ శాంపిల్ తో మరొక డ్రోన్ వెళ్ళింది.ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి,వైద్య అధికారులు,ఆశ వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ బావమరిది కుటుంబ వేడుకను రాజకీయం చేయడం సమంజసం కాదు... మాజీ జెడ్పీటీసి ఆంగోత్ లలిత హాతిరాం..

దామరచర్ల మండలం.అక్టోబర్ 29 (జనసముద్రం న్యూస్):

ప్రజా క్షేత్రంలో ప్రజలు ఎన్నుకున్న తరువాత ప్రజల సంక్షేమం కోసం,ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం పనిచేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 6 పథకాలను అమలు చేయకుండా వ్యక్తిగత విషయాలను రాజకీయాలు చేయడం దేనికి సంకేతం అని మాజీ జెడ్పిటిసి ఆంగోతు లలిత హాథిరాం ఆరోపించారు,మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఎదుర్కోలేక కేటీఆర్ బావమరిది కుటుంబ వేడుక కార్యక్రమం చేసుకుంటే ఇంట్లో డ్రగ్స్ దావతు అంటూ ప్రచారం చేయడం రాజకీయ లబ్ధి కోసమే అని అన్నారు.కేటీఆర్ ను ఆయన భార్య ఇమేజ్ ని డామేజ్ చేసేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ముందస్తు ప్రణాళిక ప్రకారమే కేటీఆర్ బావమరిది ఇంటిపై దాడులు చేశారని హామీలను విస్మరించి హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చడం



మూసి ఆధునీకరణ పేరుతో వందలాది మందిని నిరాశ్రయులను చేస్తుండడంతో వారి పక్షాన నిలబడి ప్రభుత్వ చర్యలను ఎండగడుతుండడంతో ఇ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు దిగుతుందని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు.వారి వెంట వారి సతీమణి లలిత హథిరం,మాజీ సర్పంచ్ రమేష్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ మధు తదితరులు ఉన్నారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల ఉమ్మడి నల్లగొండ జిల్లా 14 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సుగల విద్యార్థులకు క్రీడా పోటీలు ఎస్ ఓ ఈఅనంతరంయాదాద్రిభువనగిరిలోప్రారంభమైనాయి ఈ ప్రారంభ వేడుకలలో ఈరోజు గెలిచినటువంటి విద్యార్థులకుముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆర్ సి సంధ్యారాణిమాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు శారీరిక దారుఢ్యము తోపాటు మానసిక ఉల్లాసాన్ని , , పెంపొందిస్తాయి విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులను ఉన్నత శిఖరాలు సాధించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు ఎస్ ఓ ఈ స్కూల్ 1 ప్రిన్సిపల్ వీరమల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల ద్వారావిద్యార్థులలోపట్టుదలచురుకుదనంపెరుగుతుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మరి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram